

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా

సంపుటి : 7 సంచిక : 293 శుక్రవారం 25-09-2026 ఎడిటర్ : బరిగెల శివ ■ పేజీలు : 8 ■ వెల : 5.00

పబ్లిషర్స్ : తెలంగాణ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూర్, తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్










# కల్తీ మందుల కమ్మని బాగోతం

## ప్రభుత్వ అధికారుల చూపు ప్రైవేట్ వ్యాపారం వైపు..



డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

ప్రజల ప్రాణాలతో చెలగాటలాడే మెడిసిన్ మాఫియాను అరికట్టాలని డాక్టర్ బరిగెల శివ కోరారు. పేదవాళ్లకు సరియైన వైద్యం అందించాలనే మానవత్వ దృక్పథం కార్పోరేట్ వైద్యశాలలకు లేదని స్పష్టం చేశారు.సీజనల్ వ్యాధుల నుండి పేద ప్రజలను రక్షించడానికి ప్రభుత్వ వైద్యానికి అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలను అప్రమత్తం చేస్తుండగా ప్రభుత్వ వైద్యశాలలో మకాం వేసిన సీనియర్ డాక్టర్లు ప్రజలకు వైద్య సేవలనుదించే క్రమంలో ప్రజల ప్రాణాలతో వ్యాపారాలు చేస్తున్నారని మండిపడ్డారు.ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం చేయించుకోవడానికి వెళుతున్న పేద ప్రజలను వివిధ రకాల టెస్టుల పేరు మీద ప్రైవేట్ ఆసుపత్రిలకు పంపిస్తూ, ప్రైవేట్ ల్యాబ్ లకు పంపిస్తూ రహస్య ఒప్పందాల మీద ప్రభుత్వ వైద్య సేవలను వ్యాపారాలకు వాడుకుంటున్నారని వాటిని ప్రభుత్వం అరికట్టాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.రాష్ట్రంలో పెరిగిపోతున్న ఆర్థిక అసౌకర్యాల మూలంగా ప్రజలు వైద్యం చేయించుకోవాలంటేనే భయపడుతున్నారని గుర్తు చేశారు.ప్రజల మానసిక స్థితిగతులతో వ్యాపారాలు చేస్తున్నట్లు అనేక చోట్ల వెలుగులోనికి వస్తున్నప్పటికిని కార్పొరేట్ వైద్యానికి కొదవలేని విధంగా వైద్య వ్యాపారం నడుస్తుండగా నిరుపేద ప్రజలు వైద్య సౌకర్యాలను పొందుకునే పరిస్థితి ఎలాగంటూ బాధపడ్డారు.

**అరకొర సౌకర్యాలతో ప్రభుత్వ వైద్యం.**

తెలుగు రాష్ట్రాల్లో ఏ ప్రాంతంలో చూసిన ఎక్కువగా నిరుపేద ప్రజలే జీవిస్తున్నారని వాళ్ళందరు అనారోగ్య బారిన పడుతున్న సందర్భంలో ప్రభుత్వ వైద్యానికి ఎక్కువగా మొగ్గుచూపుతూ ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవల వల్ల ప్రాణాలు కాపాడుకోవాలని ఎంతో నమ్మకంతో ప్రభుత్వ వైద్యశాలలకు వెళుతూ ఉంటుండగా వైద్య వ్యాపారం పేరు మీద తెగ ఇబ్బందులకు గురవుతూ వైద్యం రూపంలో అందించబడుతున్న అరకొర సౌకర్యాల విధానాలను గుర్తుకు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రాష్ట్రంలో ఎక్కడ చూసినా ప్రధాన ప్రభుత్వ వైద్యశాలల్లో సైతం సరైన వైద్య పరికరాలు లేకపోవడం వల్ల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు సకాలంలో అందించబడడం లేదని అలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్న ప్రజలు తీవ్రమైన మనోవేదనకు లోనవుతున్నారని బాధ వ్యక్తం చేశారు.ప్రజాసేవ పట్ల ప్రభుత్వ వైద్య సేవల పట్ల జిల్లా కలెక్టర్ల యంత్రాంగం ఎప్పటికప్పుడు నిఘా వేస్తూ ప్రజల ప్రాణాలకు సరైన వైద్య సేవలు అందించబడే విధంగా తగిన చర్యలు చేపడుతున్నప్పటికీ వైద్యశాలలో వైద్యం అందుబాటులోనికి తీసుకొచ్చి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాల్సిన అధికారులు పూర్తి నిర్లక్ష్యాన్ని వహిస్తున్నట్లు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ వైద్యశాలల ప్రభుత్వ అధికారుల తీరు కండ్లకద్దినట్టు కనిపిస్తుందన్నారు.తెలుగు రాష్ట్రాల్లో జిల్లాకు ఒక పేరు మోసిన ప్రభుత్వ వైద్యశాలను నిర్మిస్తూ లక్షలాది మంది పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందుబాటులోనికి తీసుకురావాలని ప్రభుత్వాలను కోరారు.కొన్ని జిల్లాలలో నిర్మాణ రూపం పూర్తయి వైద్య సేవలు అందించాల్సిన ప్రభుత్వ వైద్యశాలలు ఇంకా ప్రారంభోత్సవానికి నోచుకోలేదని వాటివల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు.

**కార్పొరేట్ వైద్యం యమకాస్లి.**

కార్పొరేట్ వైద్యశాలల్లో పేద ప్రజలు వైద్యం చేయించుకునే సౌకర్యాలను కోల్పోయారని గతంలో ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ప్రతి పేదవాడు గుండె ధైర్యంతో వైద్యం చేయించుకునే వారని ఎంత పెద్ద వైద్యశాలలకు వెళ్లిన ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ప్రతి అనారోగ్య సమస్యకు వైద్యంతో పాటు సకాలంలో పరిష్కార మార్గాలు లభించేయవని కాలక్రమేన వైద్యశాల వైద్య సేవల రూపంలో వ్యాపారాలు మాత్రమే చేస్తున్నారని ఎక్కడో కొన్నిచోట్ల పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలనే మంచి మనస్తత్వం కలిగిన వైద్యులు మినహాయిస్తే.. మిగతా 2లో..

- కార్పొరేట్ వైద్యం కరకు నోట్ల వ్యాపారం.
- ప్రజల ప్రాణాలతో వైద్య వ్యాపారం.
- పేద ప్రజల ఆరోగ్యాల పట్ల ప్రభుత్వాల సానుకూల బాధ్యత ఎక్కడ.
- వైద్యం పేరుమీద టెస్టుల రూపంలో యమసొమ్ము దోసుకుంటున్నారు.
- కార్పొరేట్ మందులు సామాన్య ప్రజలకు దక్కేది ఎన్నడు.
- ఆరోగ్యశ్రీ ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలిచింది.
- ఆరోగ్య భద్రత కార్డులతో కార్పొరేట్ వైద్యశాలల వ్యాపారం.
- ప్రజలను ప్రైవేటు వైద్యం వైపు నడిపిస్తున్న ప్రభుత్వ వైద్య అధికారులు.
- నకిలీ మందుల వ్యాపారాలపై ఉక్కు పాదం మోపాలి.
- తెలుగు రాష్ట్రాల్లో పెరిగిపోయిన నకిలీ మందుల పరిశ్రమలు.



## కాంగ్రెస్ పార్టీ నేతలు తనపై తప్పుడు ప్రచారం

**హైదరాబాద్, సెప్టెంబర్ 24: (జై భీమ్ న్యూస్)**

క్షుద్ర పూజలు చేశానని కాంగ్రెస్ పార్టీ నేతలు తనపై తప్పుడు ప్రచారం చేశారని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌పై అన్ని సాక్ష్యాధారాలతో కేసు ఫైల్ చేశానని చెప్పారు. ఈ విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లానని పేర్కొన్నారు. తన పిటిషన్‌ను కోర్టు అనుమతించిందని అన్నారు. సెప్టెంబర్ 30వ తేదీన తన స్టేట్‌మెంట్ రికార్డ్ చేస్తామని కోర్టు స్పష్టం చేసిందని తెలిపారు. గురువారం నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టు వద్ద ఆయన మాట్లాడారు.తనపై అసత్య ప్రచారాల డెఫర్మేషన్ (పరువు నష్టం) కేసు ఫైల్ చేశానని పేర్కొన్నారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు ఏమైందని కాంగ్రెస్ నేతలను.. మిగతా 6లో

## రేవంత్ రెడ్డికి 'బెస్ట్ పబ్లిక్ సర్వెంట్-2026' అవార్డు..



**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరో ప్రతిష్టాత్మక పురస్కారం దక్కనుంది. కేరళకు చెందిన దివంగత సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి ఆర్యదాన్ ముహమ్మద్ స్మారకార్థం ఏర్పాటు చేసిన ఆర్యదాన్ ముహమ్మద్-2026 బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డుకు సీఎం రేవంత్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ అవార్డును ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ అందజేస్తోంది. శుక్రవారం (సెప్టెంబర్ 25న) కేరళలోని నిలంబూరులో జరిగే కార్యక్రమంలో రేవంత్ రెడ్డికి ఈ పురస్కారాన్ని ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ ప్రదానం చేయనుంది.తెలంగాణలో రైతులు, వెనుకబడిన వర్గాలు, సామాన్య ప్రజల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, ఆయన నాయకత్వాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ వర్కింగ్ ఛైర్మన్, నిలంబూర్ ఎమ్మెల్యే ఆర్యదాన్ షౌకత్ తెలిపారు. ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ ప్రకారం.. తెలంగాణలో ప్రజా సంక్షేమానికి ఉద్దేశించిన కార్యక్రమాలతో పాటు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కనిపించిన విధానాలను అవార్డు ఎంపిక కమిటీ పరిగణనలోకి తీసుకుంది. ప్రజాస్వామిక విలువల పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను కూడా జ్యూరీ ప్రస్తావించింది. ఇవన్నీ ఫౌండేషన్ ప్రకటించిన అవార్డు ఎంపిక కారణాలు అని తెలిపింది.ఆర్యదాన్ ముహమ్మద్-2026 పురస్కారానికి రేవంత్ రెడ్డిని ఎంపిక చేసిన జ్యూరీలో ముగ్గురు ప్రముఖులు ఉన్నారు. కాంగ్రెస్ ఎంపీ బెన్నీ బెహనన్, కేరళ రెవెన్యూ శాఖ మంత్రి ఏపీ అనిల్ కుమార్.. ప్రముఖ రచయిత, మేధావి కల్పెట్ట నారాయణన్ ఈ జ్యూరీ సభ్యులుగా వ్యవహరించారు. జ్యూరీ పరిశీలన అనంతరం రేవంత్ రెడ్డిని 'బెస్ట్ పబ్లిక్ సర్వెంట్-2026' అవార్డుకు ఎంపిక చేసినట్లు ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ వెల్లడించింది.ఆర్యదాన్ ముహమ్మద్ నాలుగో వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం రోజున కేరళలోని నిలంబూరులో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇదే వేదికపై సీఎం రేవంత్ రెడ్డికి అవార్డును అందజేయనున్నారు. ఈ పురస్కారం కింద రూ.1 లక్ష నగదు బహుమతి, ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేయనున్నారు. కార్యక్రమంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) కె.సి. వేణుగోపాల్ పాల్గొని ఆర్యదాన్ ముహమ్మద్ స్మారక ఉపన్యాసం చేయనున్నారు.

**ఎవరీ ఆర్యదాన్ ముహమ్మద్?**

కేరళ రాజకీయాల్లో సుదీర్ఘకాలం పనిచేసిన కాంగ్రెస్ నాయకుడు ఆర్యదాన్ ముహమ్మద్. నిలంబూర్ నియోజకవర్గం నుంచి ఆయన 8 సార్లు కేరళ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. వివిధ దశల్లో రాష్ట్ర మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. కేరళ శాసనసభ అధికారిక ప్రొఫైల్ ప్రకారం ఆయన కార్మిక సంఘాలు, రాజకీయ, ప్రజా జీవితంతో సుదీర్ఘంగా అనుబంధం కలిగి ఉన్నారు. ఆయన స్మారకార్థం ఏర్పాటు చేసిన ఫౌండేషన్.. ప్రతి ఏడాది ప్రజా సేవకు సంబంధించిన పురస్కారాలను అందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ క్రమంలో 2026 సంవత్సరానికి సంబంధించిన 'బెస్ట్ పబ్లిక్ సర్వెంట్' అవార్డును తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రకటించింది.



## ప్రభుత్వాస్పత్రుల్లో సేఫ్టీ ఆడిట్లు..

**- మంత్రి దామోదర కీలక ఆదేశాలు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో భద్రతా ప్రమాణాలను మరింత పటిష్టం చేసేందుకు ప్రభుత్వం కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో నెల రోజుల్లో సేఫ్టీ ఆడిట్లు పూర్తి చేయాలని మంత్రి దామోదర అధికారులను ఆదేశించారు. ఆస్పత్రుల్లో అగ్ని ప్రమాదాలు, విద్యుత్ లోపాలు, భవన నిర్మాణ భద్రతకు సంబంధించిన అంశాలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. ఇకపై ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఫైర్ సేఫ్టీ, ఎలక్ట్రికల్ సేఫ్టీ ఆడిట్లు నిర్వహించాలని, ఏడాదికి ఒకసారి స్ట్రక్చరల్ సేఫ్టీ ఆడిట్ చేపట్టాలని స్పష్టం చేశారు. ఆస్పత్రుల్లో అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు రోగులు, వారి సహాయకులను సురక్షితంగా.. మిగతా 6లో

# ఖైరతాబాద్‌లో..
# ఉప ఎన్నిక ఖాయం..?

**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (జై భీమ్ న్యూస్)**

దానం నాగేందర్‌కు సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ ఫిరాయింపుల కేసులో ఇటీవల ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా దానంపై తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు వేయగా.. ఆయన సుప్రీంను ఆశ్రయించారు. ఆ పిటిషన్ విచారణకు రాగా.. సుప్రీం కోర్టు లో ఆయనకు షాక్ తగిలింది. హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టు సమర్థించింది. వ్యక్తిగతంగా వేరే పార్టీలో చేరితే తప్పు కాదని.. పదవితో పాటే చేరితే పార్టీ ఫిరాయింపుల కిందకే వస్తుందని సుప్రీం స్పష్టం చేసింది. అనర్హతపై హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ మళ్లీ ఎన్నికలకు వెళ్లండని దానంకు సూచించింది. అనంతరం పిటిషన్‌ను కొట్టేసింది. దీంతో ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక అనివార్యమైంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన తర్వాత ఉప ఎన్నిక షెడ్యూల్ ఖరారు కానుంది.కాగా, 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేందర్ బీఆర్ఎస్ తరపున ఖైరతాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం కాంగ్రెస్‌లో చేరారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. అప్పటికి ఆయన ఎమ్మెల్యేగా కొనసాగుతుండటంతో.. ఒక పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచి మరో పార్టీ అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ కింద పార్టీ ఫిరాయింపుగా పరిగణించాలంటూ అనర్హత పిటిషన్లు దాఖలయ్యాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వేర్వేరుగా అసెంబ్లీ స్పీకర్ వద్ద దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్లు దాఖలు చేశారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ 2026 మార్చి 11న పిటిషన్లను కొట్టివేశారు. దానం నాగేందర్ బీఆర్ఎస్ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకున్నట్లు నిర్ధారించడానికి తగిన ఆధారాలు లేవని స్పీకర్ అభిప్రాయపడ్డారు.స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ పాడి కౌశిక్‌రెడ్డి, ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం ఆగస్టు 21న తీర్పును రిజర్వు చేసింది. సెప్టెంబర్ 18న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్‌తో కూడిన డివిజన్ బెంచ్ తీర్పు వెలువరించింది. స్పీకర్ ఇచ్చిన ఉత్తర్వులను పక్కనపెట్టి దానం నాగేందర్‌ను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటించింది. అంతే కాదు.. ఈ అనర్హత 2024 ఏప్రిల్ 23 నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లు కూడా హైకోర్టు ప్రకటించింది. హైకోర్టు తీర్పును వెంటనే అమలు చేయకుండా నిలిపివేసి సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు అవకాశం ఇవ్వాలన్న దానం నాగేందర్ తరపు అభ్యర్థనను కూడా ధర్మాసనం అంగీకరించలేదు. తీర్పు ప్రతిని అసెంబ్లీ స్పీకర్, అసెంబ్లీ కార్యదర్శి, ఎన్నికల సంఘానికి పంపించాలని ఆదేశించింది.హైకోర్టు తీర్పు తర్వాత దానం నాగేందర్ సెప్టెంబర్ 19న సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు తీర్పును నిలిపివేయాలని కోరారు. ఆయన తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ అత్యవసర విచారణ కోరగా.. సుప్రీంకోర్టు విచారణకు అంగీకరించింది. ఈ కేసులో బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇప్పటికే కేవియట్లు దాఖలు చేశారు. తాజాగా.. ఇవాళ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు.. హైకోర్టు తీర్పును సమర్థిస్తూ దానం నాగేందర్ పిటిషన్‌ను కొట్టేసింది. దీంతో ఖైరతాబాద్‌లో త్వరలోనే ఉప ఎన్నిక రానుంది.



# సివిల్, క్రిమినల్ కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వం అద్భుత అవకాశం

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత**

**- కోర్టుల చుట్టూ తిరిగే పనిలేకుండా మధ్యవర్తిత్వంతో తక్షణ న్యాయం..**

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత సేవలు**

**పెద్దపల్లి జై భీమ్ న్యూస్:-**

సివిల్, క్రిమినల్ కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వం అద్భుత అవకాశమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కుంచాల సునీత పేర్కొన్నారు. గురువారం జిల్లా కోర్టులో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సివిల్ లేదా క్రిమినల్ కేసులైనప్పటికీ, ఇరువర్గాలు రాజీ మార్గంలో సమస్యలను పరిష్కరించుకోవడానికి మధ్యవర్తిత్వం ఒక ఉత్తమ ప్రత్యామ్నాయ మార్గమన్నారు. పూర్వం మన పల్లెల్లో పెద్దల సమక్షంలో కూర్చుని సమస్యలను ఎలా అయితే సర్దుబాటు చేసుకునేవారో, అదే పద్ధతిలో మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలను అక్కడికక్కడే పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కోర్టుకు వచ్చే ఇద్దరు వ్యక్తుల మనస్తత్వాన్ని, వారి సమస్యను లోతుగా అర్థం చేసుకుని, ఇరు వర్గాలకు ఆమోదయోగ్యమైన రీతిలో రాజీ కుదిర్చి కేసులు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా యాక్సిడెంట్ కేసులకు సంబంధించి ఇన్సూరెన్స్ లేని చోట, యజమానులతో మాట్లాడి త్వరితగతిన సెటిల్మెంట్ చేసి బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మధ్యవర్తిత్వ ప్రక్రియ ద్వారా కేసులను పరిష్కరించుకోవడానికి ఎవరికీ ఎలాంటి ఆర్థిక భారం ఉండదని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఈ సేవలు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉంటాయని




తెలిపారు. శిక్షణ పొందిన 20 మంది ప్రత్యేక అడ్వకేట్లు మధ్యవర్తులుగా అందుబాటులో ఉన్నారని వెల్లడించారు. కోర్టుల చుట్టూ తిరిగే పనిలేకుండా మధ్యవర్తిత్వంతో తక్షణ న్యాయం పొందవచ్చని, ప్రజలందరూ సంవత్సరాల తరబడి కాలం, డబ్బు వృథా చేసుకోకుండా, న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందుబాటులో ఉన్న ఈ మధ్యవర్తిత్వ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వంగర భవాని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీనిజ కోహిర్కర్, కోర్టు సూపరింటెండెంట్ శేఖర్ తదితరులున్నారు.

# కల్తీ మందుల కమ్మని బాగోతం

మొదటిపేజీ తరువాయి

ప్రతి చోటా కార్పొరేట్ వైద్యాన్ని విపరీతమైన రేట్లు పెంచి పేద ప్రజలకు వైద్యాన్ని దూరం చేస్తున్నారని అన్నారు.తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వం మంజూరు చేసిన హెల్త్ కార్డులు కార్పొరేట్ వైద్యశాలలో ఎక్కువ చోట్ల అంగీకారానికి నోచుకోకుండా ఆటంకాలు కల్పించబడాన్ని వైద్యశాలలు ప్రజాసేవలకన్నా వైద్యం పేరు మీద వ్యాపారాలకే ఎక్కువగా మొగ్గుచూపుతున్నట్లు కనిపిస్తుండగా ప్రభుత్వాలు కూడా కార్పొరేట్ వైద్యానికి అన్ని విధాలుగా సహకరిస్తున్నట్లు ప్రైవేట్ కార్పొరేట్ వైద్యశాలలు చెల్లిస్తున్న ప్రభుత్వ పన్నుల మినహాయింపు వెల్లడిస్తుందన్నారు.

**నకిలీ మెడిసిన్ నాణ్యత లోపం.. మెడిసిన్ మాఫియా దౌర్జన్యాలు.**

ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటున్న ప్రభుత్వ మెడిసిన్ ప్రజల ప్రాణాలను కాపాడుతూ ఉండగా ప్రైవేట్ కార్పొరేట్ వైద్యశాలలకు సంబంధించిన మెడిసిన్ లెక్కకు మించిన ఖర్చుతో ఉంటుండగా ప్రజలు అలాంటి మందులను కొనుగోలు చేసుకోలేక ఇబ్బందులు పడుతున్నారని అదే సందర్భంలో ప్రభుత్వ మందులకు ప్రైవేట్ మందులకు లెక్కలేనంత ఆర్థిక వ్యత్యాసం ఉంటుండగా డబ్బులు పెట్టి మందులు కొనుక్కోలేని పేదలంతా మెడిసిన్ మాఫియా దౌర్జన్యాలకు బలైపోతున్నారన్నారు.మెడిసిన్ మాఫీయా ఆగడాలను అడ్డుకట్ట వేయలేని వైద్యశాఖ ఉన్నతాధికారులు నకిలీ మందులను,ఎక్స్పైరీటీ అయినటువంటి మందులను గుర్తించలేక యదేచ్ఛగా జరుగుతున్న నకిలీ మందుల వ్యాపారాలపై పట్టింపులేని పద్ధతిని కొనసాగిస్తున్నారని మండిపడ్డారు.ముఖ్యంగా ఐదు భాగాలలో కార్పొరేట్ వైద్యం కొనసాగడాన్ని ఇటు ప్రభుత్వాలు గానీ అటు ప్రజలు గాని పసిగట్ట లేకపోవడం బాధాకరమన్నారు.మొదటగా అత్యవసర టెస్టుల పేరు మీద వైద్యాన్ని కొనసాగిస్తూ ప్రజల నుండి డబ్బులు దండుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.రెండవదిగా అత్యవసర మందులు రాయడం కోర్సుల రూపంలో వాటిని వాడమని ప్రజలపై మందుల బారాన్ని వేస్తూ ఇబ్బందుల పాలు చేస్తున్నారని తెలిపారు.మూడవదిగా హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యేటట్లు సంబంధిత సిబ్బంది ద్వారా రిపోర్ట్స్ ను పరిశీలిస్తూ ప్రేరేపించడం పేద ప్రజల ఆర్థిక స్తోమతపై పెనుబారంతో కూడిన వైద్యాన్ని మోయాల్సి వస్తుందని బాధపడ్డారు.



నాలుగోదిగా గుండెలు గుబేలుమనే హాస్పిటల్ బిల్స్ తో ప్రజలను వేధిస్తున్నారని ఆర్థికంగా స్తోమత ఉన్న వాళ్ళు బిల్లులు కట్టుకునే అవకాశం ఉంటుండగా ఆర్థిక స్థోమత లేని వాళ్ళు బిల్లులు కట్టలేక ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వీటన్నిటిమీద ప్రభుత్వాలు గానీ రాజకీయ పార్టీలు గానీ మనసు కేంద్రీకరించి వాటిని జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో సాధారణ బిల్లులతో వైద్యం కొనసాగించబడే విధంగా చర్యలు చేపట్టలేకపోవడం వల్ల ప్రతి జిల్లాలో ప్రతి మండలంలో తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ చూసినా ప్రైవేట్ వైద్యం పైసా వ్యాపారంగా మారిపోయి సామాన్యుల బ్రతుకులు విగత జీవులుగా మార్చేతున్నాయని అన్నారు. అదే సందర్భంగా రాజకీయ పలుకుబడి కలిగిన వ్యక్తులు ఎలాంటి వైద్యశాలలోనైనా తగినటువంటి వైద్య సౌకర్యాలు పొందుకుంటూ అన్ని విధాల లబ్ధి పొందుతుండగా ఎటు చూసినా పేద ప్రజలకు మాత్రమే కార్పొరేట్ వైద్య సేవలు ఇబ్బందికర పరిస్థితుల్లో సేవలందించబడుతున్నాయని అవి కూడా స్థాయికి మించిన వైద్యం అవుతున్నందున ప్రజలు కార్పొరేట్ వైద్యం పొందుకోలేక ప్రభుత్వ వైద్యం అందుబాటులో లేక ప్రాణాలు పోగొట్టుకోవడమే తరుణమని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న నకిలీ మెడికల్ మాఫియాను నియంత్రిస్తే తప్ప కార్పొరేట్ వైద్యం కాశ్లీతనాన్ని తగ్గించలేమనేది పచ్చి నిజమన్నారు.చాలా సందర్భంలో కాలం చెల్లిన మందులను కవర్లు మార్చి వాడడాన్ని పూర్తిగా నిర్మూలించాలని ప్రభుత్వం తరపున ప్రతి జిల్లాలో ప్రభుత్వ వైద్యాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు సేవలు అందించాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంపులు ఆరోగ్య సేవల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజాసేవను బలోపేతం చేయాలని లేనియెడల తెలుగు రాష్ట్రాల్లో పేద ప్రజలు వైద్యానికి దూరమై అల్లాడాల్సిన పరిస్థితి మరింత పెరిగిపోతుందన్నారు.ప్రైవేట్ కార్పొరేట్ వైద్యశాల వైద్య సేవల పరిస్థితి దినదినానికి పైపెచ్చు ఆగడాలతో కొనసాగుతుండగా చాలా సందర్భాల్లో మరణించిన వ్యక్తులకు వైద్య సేవలు అందిస్తూ అబ్జర్వేషన్స్ పేరుమీద అడ్డగోలు బిల్లుల రూపంలో వ్యాపారాలు చేస్తున్నారని ఏదేమైనా తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ కార్పొరేట్ వైద్యశాలలో పేద ప్రజలకు వైద్య సేవలు అందించబడే విధంగా అన్ని విధాల చర్యలు తీసుకోవాలని అత్యధిక ఫీజులను నియంత్రిస్తూ ప్రజా ఆరోగ్యాల పట్ల బాధ్యత వహించాలని కోరారు.

## నేడు ఖైరతాబాద్ బడా
# గణేశుని నిమజ్జనం..

**- అమల్లోకి ట్రాఫిక్ ఆంక్షలు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 24:**

ఖైరతాబాద్ బడా గణేశుని నిమజ్జనానికి శరవేగంగా ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయి. ఈ రోజు అర్ధరాత్రి 12 గంటల అనంతరం.. చతుర్దశి రోజున వేద పండితులు కలశపూజ నిర్వహించనున్నారు. శుక్రవారం) ఉదయం 5 గంటలకు స్వామివారికి పూజలు నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 6 గంటలకు శోభాయాత్ర ప్రారంభం కానుంది. రేపటి నిమజ్జనం కోసం ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయి. ఇప్పటికే స్వామి దర్శనాలను అధికారులు నిలిపివేశారు. శోభాయాత్రకు అడ్డుగా ఉండే షెడ్లను తొలగిస్తున్నారు. ఈ మేరకు వెల్డింగ్ పనులు కొనసాగుతున్నాయి. బడా గణేశ్ శోభాయాత్ర కోసం టస్కర్ వాహనాన్ని ఉత్సవ సమితి సభ్యులు తీసుకువచ్చారు.

**బడా గణేశుని శోభాయాత్ర**

ఉదయం పూజ అనంతరం ఖైరతాబాద్ గణేశుని శోభాయాత్ర మొదలవుతుంది. ఉదయం 6 గంటలకు గణేశ్ మండపం నుంచి శోభాయాత్ర ప్రారంభమవుతుంది. సెన్సేషన్ థియేటర్, రాజ్‌దూత్ చౌరస్తా, టెలిఫోన్ భవన్, ఇక్బాల్ మినార్, తెలంగాణ తల్లి చౌరస్తా మీదుగా.. లుంబినీ పార్క్ పక్కన ఉన్న ఎన్టీఆర్ మార్గ్ మీదుగా గణేశ్ విగ్రహాన్ని తరలిస్తారు. అనంతరం హుస్సేన్‌సాగర్‌లో స్వామివారి విగ్రహాన్ని నిమజ్జనం చేయనున్నారు.కాగా.. మధ్యాహ్నం 12 గంటల్లోపే నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంగా అధికారులు పనిచేస్తున్నారు. 69 అడుగుల ఖైరతాబాద్ గణేశుని నిమజ్జనం కోసం లాంగ్ బూమ్ మెకానికల్ క్రేన్‌ను ఏర్పాటు చేశారు.

**నిమజ్జనం వేళ ట్రాఫిక్ ఆంక్షలు..**

ఖైరతాబాద్ గణేశుని నిమజ్జన నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలు కానున్నాయి. ఈ మేరకు సెప్టెంబర్ 25 ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 10 గంటల వరకు ఈ ఆంక్షలు అమలవుతాయి.ఖైరతాబాద్ ఫ్లైఓవర్, ఎన్టీఆర్ మార్గ్, పీవీఎన్ఆర్ మార్గ్/నెక్లెస్ రోడ్, ట్యాంక్‌బండ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉండనున్నాయి. అయితే.. విగ్రహాలను తరలించే వాహనాలకు మాత్రమే ప్రధాన ఊరేగింపు మార్గంలో అనుమతి ఉంటుందని.. మిగతా వాహనదారులంతా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.కాగా.. నారాయణగూడ, ఆర్టీసీ ఎక్స్ రోడ్, ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజా ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ ఆంక్షలు అమలవుతాయని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో వాహనదారులు పోలీసులకు సహకరించాలని వారు కోరారు.

## ప్రభుత్వాస్పత్రుల్లో
# సేఫ్టీ ఆడిట్లు..

మొదటిపేజీ తరువాయి

బయటకు తరలించేందుకు ప్రత్యేక ఎమర్జెన్సీ ఎవాక్యుయేషన్ ప్లాన్‌లు సిద్ధం చేయడంతో పాటు క్రమం తప్పకుండా మాక్ డ్రిల్స్ నిర్వహించాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ ఆస్పత్రులతో పాటు ప్రైవేట్ ఆస్పత్రుల్లోనూ ఫైర్ సేఫ్టీ నిబంధనలు కచ్చితంగా అమలయ్యేలా పర్యవేక్షణ పెంచాలని మంత్రి దామోదర ఆదేశించారు. అగ్నిమాపక పరికరాలు, విద్యుత్ భద్రతా పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అన్నది ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సూచించారు. పరికరాల నిర్వహణ, మరమ్మతులు, భద్రతా చర్యలకు అవసరమైన నిధులు అందుబాటులో ఉండేలా ఫైర్, ఎలక్ట్రికల్ సేఫ్టీ పరికరాల నిర్వహణకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని తెలిపారు. ఆస్పత్రుల్లో భద్రతా ప్రమాణాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి స్పష్టం చేశారు.

## వర్షాల పట్ల ప్రజలు
# అప్రమత్తంగా ఉండాలి

**- వార్డు మెంబర్ల ఫోరం భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జీ రేణుకుంట్ల రమణకుమార్**

**భూపాలపల్లి జిల్లా, సెప్టెంబరు 2026 (జై భీమ్ న్యూస్)**



భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలంగాణ వార్డు మెంబర్ల ఫోరం భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జీ రేణుకుంట్ల రమణకుమార్ విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు బయటకు వెళ్లకుండా, లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వర్షాల సమయంలో విద్యుత్ స్తంభాలు, కరెంటు వైర్లు, ట్రాన్స్ ఫార్మర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తాక రాదని హెచ్చరించారు. వ్యవసాయ పనులు, ఇతర పనులు నిర్వహించే సమయంలో విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. భారీ వర్షాలతో వాగులు, చెరువులు, కాలువలు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నం దున వాటి వద్దకు వెళ్ల కూడదని సూచించారు. ముఖ్యంగా పిల్లలు, యువత నీటి ప్రవాహాల వద్దకు వెళ్లకుండా కుటుంబ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
శుక్రవారం 25- 09- 2026
www.jaibheemtv.com



# పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**- పిల్లల్లో ఆత్మవిశ్వాసం నింపిన జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

కష్టాలను ధైర్యంగా అధిగమించి పట్టు దలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించా లని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పిల్లలకు సూచించారు. ఇతరులతో తమను తాము పోల్చుకుని నిరాశ చెందకుండా ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. తూర్పు గోదావరి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో స్పాన్సర్‌షిప్, పీఎం కేర్స్ పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న పిల్లలు, వారి సంరక్షకులతో ప్రత్యేక ముఖాముఖి కార్యక్రమాన్ని రాజమహేంద్రవరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయ పీజీ ఆర్ఎస్ హాలులో నిర్వహించారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్‌లో పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పిల్లలతో నేరుగా మాట్లాడి వారి చదువు, అభిరుచులు, భవిష్యత్ లక్ష్యాలు, అవసరాలు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జీవితంలో ముందుకు సాగుతున్న ప్రతి ఒక్కరికీ ఏదో ఒక దశలో కష్టాలు, ప్రతికూల పరిస్థితులు ఎదురవుతాయని, చిన్న వయస్సులోనే తల్లిదండ్రులను కోల్పోవడం వంటి పరిస్థితులు ఎదురైనా వాటిని ధైర్యంగా అధిగమించి లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. పరిస్థితులను చూసి నిరాశ చెందకుండా కష్టపడి చదవాలని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొం దించుకోవాలని తెలిపారు. ఇతరులతో తమ ను తాము పోల్చుకోవద్దని, ప్రతి ఒక్కరి పరి స్థితులు, అవకాశాలు వేర్వేరుగా ఉంటాయని చెప్పారు. బాగా చదువుకోవాలనే సంకల్పం, కష్టపడే తత్వం ఉంటే పిల్లల లక్ష్య సాధనకు ప్రభుత్వం, సమాజం ఎల్లప్పుడూ అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. తమకు ఎదురయ్యే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను తమ సొంత పిల్లల్లా చూసుకుంటూ వారికి అండగా నిలుస్తున్న కుటుంబ సభ్యులు, సంరక్షకులకు కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉద్దేశాన్ని సీడీపీవో శ్రీదేవి వివరించారు. స్పాన్సర్‌షిప్, పీఎం కేర్స్ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న పిల్లలకు అవసరమైన విద్య, సదుపాయాలు, ఇతర అవసరాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు ఈ ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, తల్లి లేదా తండ్రిలో ఒకరిని కోల్పోయిన పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పిల్లలు, హెచ్ఐవీ ప్రభావిత పిల్లలు కలిపి మొత్తం 660 మంది స్పాన్సర్‌షిప్ పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. కరోనా సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన 10 మంది పిల్లలకు పీఎం కేర్స్ పథకం ద్వారా సహాయం అందిస్తున్నామని వివరించారు. పీఎం కేర్స్ కింద రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.10 లక్షలు, కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.10 లక్షలు చొప్పున మొత్తం రూ.20 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని, ఈ మొత్తాన్ని పిల్లలకు 23 సంవత్సరాల వయస్సు పూర్తయిన అనంతరం అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో పిల్లలు, యువతతో జిల్లా కలెక్టర్, అధికారులు ముఖాముఖిగా మాట్లాడి వారి విద్యా పరిస్థితులు, అనుభవాలు, భవిష్యత్ లక్ష్యాలు, ఉపాధి అవకాశాల గురించి తెలుసుకున్నారు. కొంతమంది యువత తమ స్వయం ఉపాధి ఆలోచనలు, యంత్ర పరికరాల కొనుగోలుకు అవసరమైన సహాయం వంటి అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వాటిని పరిశీలించి అవసరమైన సహకారం అందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పదో తరగతి అనంతరం ఐటీఐ, వృత్తి విద్యా కోర్సులు, సాంకేతిక నైపుణ్యాలను అభ్యసించడం ద్వారా ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చని కలెక్టర్ వివరించారు. ప్రస్తుతం డిమాండ్ ఉన్న సాంకేతిక నైపుణ్యాలను నేర్చుకుని భవిష్యత్‌లో మంచి ఉపాధి అవకాశాలను పొందేలా విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు. యశస్వి, రెండో తరగతి, భారతీయ విద్యా భవన్, పాలకొల్లు; జాహ్నవి, ఐదో తరగతి, శ్రీ సత్యసాయి విద్యానికేతన్, పాత తుంగపాడు తదితర చిన్నారులు కలెక్టర్‌తో మాట్లాడారు. వారి చదువు, అభిరుచులు, భవిష్యత్ లక్ష్యాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కరోనా సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన సందర్భాల్లో వారిని ఓదార్చేందుకు మొబైల్ ఫోన్లు అందించిన పరిస్థితులు ఉన్నాయని అధికారులు తెలిపారు. ఆన్‌లైన్ తరగతులు, విద్యా కార్యక్రమాల కారణంగా కూడా పిల్లల్లో మొబైల్ వినియోగం పెరిగిందన్నారు. మొబైల్ ఫోన్‌ను విద్యాభ్యాసం, సందేహాల నివృత్తి, విద్యా సమాచారం తెలుసుకోవడం, తల్లిదండ్రులతో సంప్రదింపులు వంటి సానుకూల ప్రయోజనాలకు మాత్రమే పరిమితంగా వినియోగించాలని సూచించారు. అధికంగా, పర్యవేక్షణ లేకుండా మొబైల్ వినియోగిస్తే పిల్లలపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉన్నందున సంరక్షకులు తగిన శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు, సిబ్బంది, బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ జె. సంతోషి కుమారి, హరితదళం ఎన్‌జీవీ వై. చిట్టిబాబు,








## ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుపై వ్యాఖ్యలను ఖండించిన దళిత సంఘం నాయకులు


**నస్పూర్, సెప్టెంబర్ 24 (జై భీమ్ న్యూస్)**

మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావుపై నస్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ సురిమిల్ల వేణు, సుధమల్ల అశోక్ తేజ ఇటీవల చేసిన వ్యాఖ్యలను దళిత సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం దళిత సంఘాల నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత రెండు రోజులుగా ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావును ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు సరికావని అన్నారు. 2020 మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సురిమిల్ల వేణుకు 2023లో మున్సిపల్ చైర్మన్ పదవి దక్కేలా ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు సహకరించారని పేర్కొన్నారు. సాధారణ కార్యకర్తగా ఉన్న సమయంలో రాజకీయంగా ప్రోత్సహించి పదవి దక్కేలా సహకరించిన వ్యక్తిపైనే ప్రస్తుతం విమర్శలు చేయడం తగదని దళిత సంఘం నాయకులు అభిప్రాయపడ్డారు. రాజకీయంగా భేదాభిప్రాయాలు ఉంటే వాటిని ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యక్తపరచాలని, వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా భవిష్యత్తులో ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా సంయమనం పాటించాలని దళిత సంఘం నాయకులు సూచించారు. రాజకీయ విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలని, వ్యక్తిగత స్థాయికి తీసుకెళ్లకుండా ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని వారు కోరారు.

## చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- రజక విద్యార్థి విభాగం ఇన్‌చార్జ్ కొరపల్లి రాజేష్ పిలుపు**

**హన్మకొండ, సెప్టెంబర్ 24 (జై భీమ్ న్యూస్)**



భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిన వీరవనిత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల చాకలి ఐలమ్మ జయంతి కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని రజక విద్యార్థి విభాగం ఇన్‌చార్జ్ కొరపల్లి రాజేష్ పిలుపునిచ్చారు. ఈ నెల 26వ తేదీ శనివారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని నిర్వహిం చనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ఆమెకు ఘనంగా నివాళులు అర్పించనున్నట్లు పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ అణగారిన వర్గాల హక్కుల కోసం, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా, వెట్టి చాకిరీ నిర్మూలన కోసం ధైర్యంగా పోరాడారని రాజేష్ తెలిపారు. ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. జయంతి కార్యక్రమానికి విద్యార్థులు, మేధావులు, కవులు, కళా కారులు, బీసీ సంఘాల నాయకులు, మహిళలు, సామా జికవేత్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రజక విద్యార్థి విభాగం ఇన్‌చార్జ్ కొరపల్లి రాజేష్ కోరారు.

## హనుమకొండ జిల్లా అథ్లెటిక్స్ పోటీల్లో సెయింట్ పీటర్స్ విద్యార్థుల ప్రతిభ

**- 100 మీటర్ల పరుగు, షాట్‌పుట్‌లో పతకాలు సాధించిన విద్యార్థులు**

**హనుమకొండ, 24 సెప్టెంబరు 2026 (జై భీమ్ న్యూస్)**



హనుమకొండ జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో సెయింట్ పీటర్స్ సెకండరీ స్కూల్, హనుమకొండకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ నెల 22న హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో అండర్–8, 10, 12, 14, 18, 20 బాల బాలికల విభా గాల్లో అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాఠ శాలకు చెందిన ఇంటర్మీడియట్ సీబీఎస్ఈ ప్లస్--2 విద్యార్థి మిర్జా మొహమ్మద్ బేగ్ అండర్--18 బాలుర 100 మీటర్ల పరుగు విభాగంలో పాల్గొని మూడో స్థానం సాధించి పతకం అందుకున్నాడు. అదేవిధంగా షాట్‌పుట్ విభాగంలోనూ పాల్గొని రెండో స్థానం సాధించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. మరో విద్యార్థి సుల్తాన్ ఖొసైన్ 100 మీటర్ల పరుగు, షాట్‌పుట్ విభాగాల్లో పాల్గొని ప్రతిభ కనబరిచాడు. విద్యార్థుల ప్రతిభను పాఠశాల ప్రిన్సిపాల్ డా. గోపి, పీఈటీలు, కోచ్‌లు, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యం, సిబ్బందిని అభినందిస్తూ భవిష్యత్ పోటీల్లో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

## సింగపూర్ విద్యావ్యవస్థపై తెలంగాణ ఉపాధ్యాయుల అధ్యయనం




**- బొల్లికుంట ఉపాధ్యాయుడు చల్లా కృష్ణారెడ్డి సింగపూర్ విద్యా పర్యటన నివేదిక**

**వరంగల్, సెప్టెంబర్ 24 (జై భీమ్ న్యూస్)**

సింగపూర్ విద్యావ్యవస్థ, బోధనా పద్ధతులు, పాఠశాలల నిర్వహణ, సాంకేతిక ఆధారిత బోధన, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేసేందుకు తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఉపాధ్యాయుల బృందం ఈ నెల 12 నుంచి 19వ తేదీ వరకు సింగపూర్‌లో విద్యా పర్యటన చేపట్టింది. ఈ బృందంలో వరంగల్ జిల్లా బొల్లికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు చల్లా కృష్ణారెడ్డి పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా సింగపూర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ (ఎన్ఐఈ)తో పాటు పలు పాఠశాలలను సందర్శించి అక్కడి బోధనా పద్ధతులు, పాఠశాల నిర్వహణ, విద్యార్థుల అభ్యసన విధానాలు, సాంకేతిక ఆధారిత బోధన, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. సింగపూర్‌లో ఆంగ్లం, మలయ్, మాండరిన్, తమిళం నాలుగు అధికారిక భాషలు ఉండగా, ఆంగ్లాన్ని ప్రధాన బోధనా భాషగా, మాతృభాషను రెండో భాషగా అభ్యసించే ద్విభాషా విద్యా విధానం అమలులో ఉందని చల్లా కృష్ణారెడ్డి తెలిపారు. విద్యా విధానంలో పాఠ్యప్రణాళిక, పరీక్షల విధానం, ఉపాధ్యాయుల నియామకం తదితర అంశాల్లో విద్యాశాఖ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రాథమిక విద్యకు సింగపూర్‌లో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, 6 నుంచి 12 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు ప్రాథమిక విద్య అందిస్తూ, విద్యార్థుల అభ్యసన పురోగతిని నిరంతర మూల్యాంకనం ద్వారా అంచనా వేస్తున్నారని వివరించారు. ప్రాథమిక విద్య అనంతరం ప్రైమరీ స్కూల్ లీవింగ్ ఎక్సమినేషన్ (పిఎస్ఎల్ఈ) నిర్వహించి ఆంగ్లం, గణితం, సైన్స్, మాతృభాష వంటి అంశాల్లో విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేస్తారని తెలిపారు. విద్యార్థుల అభ్యసన స్థాయి, సామర్థ్యాలను పరిగణనలోకి తీసుకుని తదుపరి విద్యా మార్గాలను ఎంచుకునే అవకాశం కల్పిస్తున్నారని చెప్పారు. మాధ్యమిక విద్యలో ఆంగ్లం, గణితం, విజ్ఞానశాస్త్రం, మాతృభాషతో పాటు సాహిత్యం, చరిత్ర, భూగోళశాస్త్రం, కళలు, సాంకేతిక విద్య, పోషకాహారం, ఆహార విజ్ఞానం వంటి విభిన్న అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. పౌరసత్వం, వ్యక్తిత్వ వికాసం, సంభాషణ నైపుణ్యాలు, జీవన నైపుణ్యాలను కూడా విద్యలో భాగంగా బోధిస్తున్నారని పేర్కొన్నారు. మాధ్యమిక విద్య అనంతరం సాంకేతిక విద్య, పాలిటెక్నిక్, జూనియర్ కాలేజీ తదితర విభిన్న విద్యా మార్గాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచుతూ, భవిష్యత్తులో ఉన్నత విద్య, ఉపాధి, జీవితానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించేలా విద్యా విధానాన్ని రూపొందించారని తెలిపారు. విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి కూడా అక్కడి పాఠశాలలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని, శారీరక విద్య, ఆరోగ్య విద్య, కళలు, సంగీతం, నాట్యం, డిజిటల్ బోధన వంటి అంశాలను విద్యలో భాగంగా చేర్చి విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సామాజిక నైపుణ్యాలను పెంపొందిస్తున్నారని వివరించారు. పాఠశాలల్లో టాబ్లెట్లు, ల్యాప్‌టాప్‌లు వంటి డిజిటల్ పరికరాలను విస్తృతంగా వినియోగిస్తూ విద్యార్థులు వర్క్‌షీట్లు,

డిజిటల్ అభ్యసన వనరులను స్వయంగా ఉపయోగించేలా ప్రోత్సహించడం తమను విశేషంగా ఆకట్టుకుందని చల్లా కృష్ణారెడ్డి తెలిపా రు. అలాగే పాఠశాలల్లో పరిశుభ్రత, పచ్చదనం, క్రమ శిక్షణ, విద్యార్థి కేంద్రిత అభ్యసనం, కిచెన్ గార్డెనింగ్ వంటి అంశాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వడం గమనించామని చెప్పారు. విద్యార్థుల్లో క్రిటికల్ థింకింగ్, విశ్లేషణాత్మక ఆలోచన, సృజనాత్మక ఆలోచన, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, జట్టు పని, సమాచార సేకరణ, డిజిటల్ లిటరసీ, మారు తున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించే సామర్థ్యం, పట్టుదల వంటి 21వ శతాబ్దపు నైపుణ్యాలను పెంపొందించే విధంగా బోధన కొనసాగుతోందని తెలిపారు. విద్యా ర్థులను కేవలం పాఠ్యాంశాలకే పరిమితం చేయకుండా భవి ష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనే లా అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంపై సింగ పూర్ విద్యావ్యవస్థ ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఆయన పేర్కొన్నారు. సింగపూర్ విద్యావ్యవస్థలోని ఉత్తమ పద్ధతులను ప్రత్యక్షంగా అధ్యయనం చేయడం తెలంగాణ ఉపాధ్యాయు లకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, అక్కడి అనుభ వాలను తెలంగాణలోని స్థానిక పరిస్థితులు, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా అన్వయించుకుని పాఠశాలల్లో అమలు చేయడం ద్వారా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, నైపుణ్యాలు, సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి మరింత తోడ్పాటు అందించవచ్చని చల్లా కృష్ణారెడ్డి తెలిపారు.

## రైతులందరూ రైతు నమోదు పూర్తి చేసుకోవాలి



**- సెప్టెంబర్ 30లోగా ఫార్మర్ రిజిస్ట్రీలో పేర్లు నమోదు చేసుకోవాలి**

**- ఆధార్ కార్డు, అనుసంధానమైన మొబైల్ నంబర్ తప్పనిసరి**

**కమలాపూర్, సెప్టెంబర్ 24 (జై భీమ్ న్యూస్)**

పట్టా పాసుపుస్తకం కలిగిన ప్రతి రైతు రైతు నమోదు (ఫా ర్మర్ రిజిస్ట్రీ) ప్రక్రియను తప్పని సరిగా పూర్తి చేసుకోవాలని ఏఈఓ ప్రశాంత్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ప్రత్యే కంగా రైతు గుర్తింపు సంఖ్య (ఫా ర్మర్ ఐడీ) అందించే ప్రక్రియలో భాగంగా ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే పట్టా పాసుపుస్తకాలు కలిగి ఉన్న రైతులు తమ వివరాలను నమోదు చేసుకోవడా నికి ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాలని కోరారు. రైతు నమోదు చేసుకునే సమయంలో ఆధార్ కార్డు, ఆధా ర్‌కు అనుసం ధానమైన మొబైల్ నంబర్ తప్పనిసరిగా వెంట తీసు కురావాలని ఏఈఓ సూచించారు. ఆధార్‌కు మొబైల్ నంబర్ అనుసంధానం అయి ఉండటం ద్వారా నమోదు ప్రక్రియను సులభంగా పూర్తి చేసుకునే అవకాశం ఉంటు ందని తెలి పారు. రైతులు తమ భూమికి సంబంధించిన వివ రాలు, వ్యక్తిగత వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చూసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో రైతులకు అందించే వ్యవసాయ సేవలు, ఎరువుల పంపిణీ, పంటల విక్ర య ప్రక్రియతో పాటు వివిధ ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, సేవలను పొందే సమయంలో రైతు గుర్తింపు సంఖ్య అవ సరమయ్యే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోకుండా నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున రైతులందరూ తప్పనిసరిగా నమోదు పూర్తి చేసుకోవాలని కోరారు. రైతులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా ఫార్మ ర్ రిజిస్ట్రీ నమోదు పూర్తి చేసుకోవాలని వ్యవసాయ శాఖ సూ చించింది. ఫార్మర్ రిజిస్ట్రీ నమోదుకు చివరి తేదీ 30 సెప్టె ంబర్ 2026గా పేర్కొన్నారు. సంబంధిత రైతులు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకొని తమ పేర్లను నమోదు చేసు కోవాలని కోరారు. ఫార్మర్ రిజిస్ట్రీ నమోదుకు సంబ ంధించి మరిన్ని వివరాలు, సందేహాల నివృత్తి కోసం ఏఈఓ ప్రశాంత్‌ను 83330 41926 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.



## దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకరణాల గుర్తింపు శిబిరం

**- 26న శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిబిరం**

**వరంగల్, సెప్టెంబర్ 24 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లాలోని దివ్యాంగులు, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు అవసరమైన సహాయ ఉపకరణాలను అందించేందుకు ఈ నెల 26వ తేదీన శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గుర్తింపు, నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు. శనివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ శిబిరానికి వరంగల్ జిల్లాలోని 13 మండలాలకు చెందిన 1 నుంచి 18 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హులైన దివ్యాంగ విద్యార్థులు హాజరై తమకు అవసరమైన సహాయ ఉపకరణాల గుర్తింపు, నిర్ధారణ ప్రక్రియలో పాల్గొనాలని అధికారులు కోరారు. ఈ శిబిరంలో బుద్ధిమాంద్యం, వినికిడి లోపం, సెరిబ్రల్ పాల్సీ, అంగవైకల్యం తదితర వివిధ దివ్యాంగత్వ కేటగిరీలకు చెందిన విద్యార్థులను నిపుణులు పరిశీలించి, వారి అవసరాలకు అనుగుణంగా అందించాల్సిన సహాయ ఉపకరణాలను గుర్తించి నమోదు చేయనున్నారు. ఏఎల్ఐఎంసీఓకు చెందిన నిపుణుల బృందం విద్యార్థులకు అవసరమైన నిర్ధారణ పరీక్షలను నిర్వహించనుంది. పరీక్షలు, పరిశీలన అనంతరం అర్హత పొందిన విద్యార్థులకు సంబంధిత నిబంధనల ప్రకారం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో అవసరమైన సహాయ ఉపకరణాలను అందించేందుకు చర్యలు తీసుకోనున్నారు. శిబిరానికి హాజరయ్యే విద్యార్థులు ఆధార్ కార్డు, సదరం ధ్రువీకరణ పత్రం, యూడీఐడీ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్ కాపీ తప్పనిసరిగా తీసుకురావాలని అధికారులు సూచించారు. జిల్లాలోని 13 మండలాలకు చెందిన అర్హులైన దివ్యాంగ విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శిబిరానికి హాజరు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారులు కోరారు. మరిన్ని వివరాలకు సమ్మిళిత విద్యా జిల్లా సమన్వయకులు డా. కె. శ్రీనివాస్‌ను 9848878455 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ మేరకు వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి బి. రంగయ్య నాయుడు ప్రకటన విడుదల చేశారు.

## లింగ వివక్షతను అరికట్టాలి.. ఆడపిల్లను కాపాడాలి



**- అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా లఘుచిత్రాల పోటీలు**

**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 24 (జై భీమ్ న్యూస్)**

అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని "లింగ వివక్షతను ఆపండి.. ఆడపిల్లను కాపాడండి" అనే నినాదంతో గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు లఘుచిత్రాల పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి. కోమల తెలిపారు. అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఈ పోటీలు నిర్వహించనున్నట్లు గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. జిలాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎస్.కె.వి.టి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎస్.కె.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సీతానగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కొవ్వూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నిడదవోలులోని ఎస్.వి.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎస్.వి.డి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొనే అవకాశం ఉందన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ కళాశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించి 2026 సెప్టెంబర్ 28లోపు లఘుచిత్రాలను అందజేయాలని డా. పి. కోమల సూచించారు. లఘుచిత్రాలు గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ నిషేధ చట్టం, ఆడపిల్లల సంరక్షణ, లింగ వివక్ష నిర్మూలన తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించే విధంగా రూపొందించాలని తెలిపారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. మొదటి బహుమతిగా రూ.30,000, రెండో బహుమతిగా రూ.20,000, మూడో బహుమతిగా రూ.10,000 చొప్పున నగదు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. విజేతలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి. కోమల వెల్లడించారు.

### లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి సహాయక చర్యలను

# పర్యవేక్షించిన ఎమ్మెల్యే





**- వనమాడి కొండబాబు**

**కాకినాడ, సెప్టెంబర్ 24, (జై భీమ్ న్యూస్)**

వాయుగుండం ప్రభావంతో కాకినాడలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లోకి వర్షపు నీరు చేరడంతో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు గురువారం నగరంలోని పలు ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి, సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షించారు. పూలేపాకులు, పర్లోవపేట, కుంభాభిషేకం రేవు, దుమ్ములపేట, అయోధ్యనగర్, కొత్త కాకినాడ తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటించి వర్షపు నీరు ఇళ్లలోకి చేరిన ప్రాంతాలను పరిశీలించారు. ముంపు కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. వర్షపు నీరు ఇళ్లలో నిలిచిపోయిన పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు. అవసరమైన చోట పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు బాధితులకు ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ, వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని ముందస్తు చర్యలు చేపడుతోందని తెలిపారు.


లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందేలా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని చెప్పారు. ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికారులు, ఎన్డీఏ కూటమి శ్రేణులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు. వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, అవసరమైన వారికి పునరావాస కేంద్రాల్లో వసతి, భోజనం, తాగునీరు, వైద్య సేవలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ పర్యటనలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, స్థానిక నాయకులు తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, సికోటి అప్పలకొండ, తుమ్మల సునీత, ఏరిపిల్లి రాము, బడే సత్యారావు, గంపల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.


### భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు

# అప్రమత్తంగా ఉండాలి

**- చెరువులు, వాగులు, నాలాల్లో నీటిమట్టాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి**
**- ఇబ్బందులు ఎదురయ్యే ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలి**
**- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**హన్మకొండ, సెప్టెంబర్ 24 (జై భీమ్ న్యూస్)**






జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశించారు. గురువారం హనుమకొండ కలెక్టరేట్ నుంచి వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో గూగుల్ మీట్ నిర్వహించిన కలెక్టర్ జిల్లాలో వర్ష ప్రభావం, ప్రస్తుత పరిస్థితులు, ముందస్తు చర్యలపై సమీక్షించారు. మండలాల వారీగా నమోదైన వర్షపాతం, చెరువులు, వాగులు, వంకలు, రహదారుల పరిస్థితిపై అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గతంలో వర్షాల సమయంలో సమస్యలు ఎదురైన ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వేలేరు, ఆత్మకూర్ మండలాల్లో బుధవారం అధిక వర్షపాతం నమోదైందని, గురువారం, శుక్రవారం కూడా ఆకస్మికంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాగులు, వంకలు పొంగిపొర్లి రహదారులపైకి వరద నీరు వచ్చే ప్రమాదం ఉందన్నారు. చెరువులు, వాగులు, వంకల వద్ద నీటిమట్టాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, వరద నీరు రహదారులపైకి వచ్చే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. జిల్లాలోని అన్ని చెరువుల్లో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వల వివరాలను సాగునీటి పారుదల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు సేకరించాలని తెలిపారు. వర్షపాతం పెరిగిన సమయంలో చెరువుల నీటిమట్టం, నీటి ప్రవాహ పరిస్థితులపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. భారీ వర్షాల సమయంలో అధికారులు తమ పరిధిలో స్థానికంగానే అందుబాటులో ఉండాలని, సమస్య తలెత్తిన వెంటనే క్షేత్రస్థాయిలో స్పందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గతంలో వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదురైన ప్రాంతాల్లో ప్రస్తుతం చేపట్టాల్సిన ముందస్తు చర్యలను పరిశీలించాలని సూచించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాలాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర చెత్తను వెంటనే తొలగించాలని, ప్రధాన నాలాల వద్ద వరద నీరు నిలిచిపోకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జీడబ్ల్యూఎంసీ పరిధితో పాటు అన్ని మండలాల్లో అవసరమైన ప్రాంతాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు జేసీబీలు, ఇతర యంత్రాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో కంట్రోల్ రూమ్‌లో అధికారులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, అత్యవసర సమాచారంపై వెంటనే స్పందించాలని సూచించారు. రహదారులు, వాగులు, వంకలు, చెరువులు, డ్రైనేజీ వ్యవస్థల పరిస్థితిపై నిరంతరం నిఘా ఉంచాలని తెలిపారు. వర్షాల కారణంగా ఎక్కడైనా నష్టం సంభవిస్తే వెంటనే పూర్తి వివరాలతో నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సూచించారు. ఈ గూగుల్ మీట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డీఎస్ వెంకన్న, జడ్పీ సీఈఓ శేషాద్రి, పరకాల మున్సిపల్ కమిషనర్ పవన్, సాగునీటి పారుదల శాఖ ఈఈ మంగీలాల్, రోడ్లు భవనాల శాఖ ఈఈ దేవిక చౌహన్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బాలిక సదనం నుంచి మరో బాలికకు చట్టబద్ధ దత్తత

**హన్మకొండ, సెప్టెంబర్ 24(జై భీమ్ న్యూస్)**

హనుమకొండలోని ప్రభుత్వ బాలికల సదనం నుంచి మరో బాలికను నల్గొండ జిల్లాకు చెందిన దంపతులు చట్టబద్ధంగా దత్తత తీసుకున్నారు. కేంద్ర దత్తత ప్రాధికార సంస్థ (సిఎఆర్ఎ) ఆదేశాల మేరకు గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఛాంబర్‌లో దత్తత ప్రక్రియను పూర్తి చేశారు.ప్రభుత్వ బాలికల సదనంలో రక్షణ, సంరక్షణ పొందుతూ విద్యాబుద్ధులు నేర్చుకున్న బాలిక తన ఇష్టానుసారం దత్తతకు అంగీకరించింది. నిబంధనల ప్రకారం అవసరమైన ప్రక్రియను పూర్తి చేసి దంపతులకు బాలికను చట్టబద్ధంగా దత్తతకు అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ బాలికను అభినందించారు. అనంతరం దత్తత తీసుకున్న తల్లిదండ్రులతో, బాలికతో మాట్లాడి ఆమె భవిష్యత్తుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. బాలికను బాగా చదివించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని తల్లిదండ్రులకు తెలిపారు. చట్టబద్ధమైన దత్తత ద్వారా పిల్లలకు మంచి కుటుంబ వాతావరణం, భద్రమైన భవిష్యత్తు కల్పించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం. విశ్వజ, బాల రక్షా భవన్ కోఆర్డినేటర్ సీహెచ్. అవంతి, ప్రభుత్వ బాలికల సదనం సూపరింటెండెంట్ ఎం. కల్యాణి, ఇన్‌చార్జి డీసీపీవో ఎస్. ప్రవీణ్ కుమార్, సోషల్ వర్కర్ సంగి చైతన్య తదితరులు పాల్గొన్నారు.






## కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్‌ను పరిశీలించిన బీఆర్ఎస్ నేతలు

**- కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతల విమర్శలు.. విద్యుత్ పరిస్థితిపై ఆందోళన**

**జయశంకర్ భూపాలపల్లి, సెప్టెంబర్ 24 (జై భీమ్ న్యూస్)**

బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూర్‌లోని కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ (టీజీ – జెంకో)ను బీఆర్ఎస్ నాయకులు గురువారం పరిశీలించారు. వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పర్యటనలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఏంట్రా వెంకట రమణారెడ్డి, తాటికొండ రాజయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు రాష్ట్రంలో విద్యుత్ సరఫరా పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ కోతలు పెరిగాయని, రైతులు విద్యుత్ సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేసినట్లు పేర్కొన్నారు. కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్‌లోని విద్యుత్ ఉత్పత్తి, బొగ్గు సరఫరా తదితర అంశాలను నాయకులు పరిశీలించారు. రాష్ట్రంలో విద్యుత్ సమస్యలకు బొగ్గు సరఫరా వ్యవహారాలు కూడా కారణమని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. జెన్‌కో కు నాసిరకం బొగ్గు సరఫరా చేయడం వల్ల రాష్ట్రానికి రూ.2,900 కోట్ల నష్టం వాటిల్లిందని వారు ఆరోపించారు. ప్లాంట్ పర్యటన సందర్భంగా పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే బీఆర్ఎస్ శ్రేణులు పోలీసుల ఏర్పాటు చేసిన బారికేడ్లను దాటి ప్లాంట్ వైపు వెళ్లినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యుత్ రంగంలో చోటు చేసుకున్న పరిణామాలను ప్రజలకు వివరించేందుకే ఈ పర్యటన చేపట్టినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి, బొగ్గు లభ్యత, ప్లాంట్ల నిర్వహణపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

## గ్రామసభల తీర్మానాల మేరకే
# అభివృద్ధి పనులు చేపట్టాలి

- గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి: మంత్రి సీతక్క

**మంగపేట, సెప్టెంబర్ 24 (జై భీమ్ న్యూస్)**

గ్రామాల్లో ప్రజల అవసరాలను గుర్తించి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. గ్రామసభల తీర్మానాల మేరకే అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మంగపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో మండల పరిధికి చెందిన 23 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను మంత్రి సీతక్క పంపిణీ చేశారు. అనంతరం మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనుల పురోగతి, పంచాయతీ నిధుల వినియోగం, ప్రజలకు అందుతున్న సేవలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టాల్సిన పనులను గ్రామసభల ద్వారా గుర్తించి తీర్మానాలు చేయాలని అన్నారు. ప్రజల సమక్షంలో పనుల అవసరం, ప్రాధాన్యతను నిర్ణయించి, చేపట్టిన పనుల వివరాలను కూడా గ్రామసభలకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అత్యవసరమైన పనులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి ఆదేశించారు. తాగునీటి ట్యాంకుల మరమ్మతులు, పైపులైన్ల ఏర్పాటు తదితర పనులను వేగంగా పూర్తి చేయాలని, మిషన్ భగీరథ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలకు ఉపయోగపడే పనులను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. వాగులపై చెక్‌డ్యామ్‌లు, వ్యవసాయ కుంటలు,

భూగర్భ జలాల పెంపునకు ఇంకుడు గుంతలు నిర్మించాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో రహదారులు, సీసీ రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాన్ని కన్నతల్లిలా భావించి బాధ్యతతో పనిచేయాలని సీతక్క సూచించారు. గ్రామాల్లోని సమస్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండటంతోపాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, గ్రామాభివృద్ధి పనులకు సంబంధించిన తీర్మానాలను పారదర్శకంగా రూపొందించాలని ఆదేశించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని శుక్రవారం నుంచి ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డులు లేని అర్హులకు దరఖాస్తు విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు. పింఛన్ దరఖాస్తులను త్వరగా పరిశీలించి ఉన్నతాధికారులకు పంపాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్‌రావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ సోమయ్య, మండల ప్రత్యేక అధికారి డీపీవో వెంకయ్య, తహసీల్దార్‌తోట రవీందర్, ఎంపీడీవో బద్రు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.






## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దు..
- విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలి
- మడికొండ బ్రదర్స్

**పరకాల, 24 సెప్టెంబరు 2026 (జై భీమ్ న్యూస్)**

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్తలు పాటించాలని మడికొండ బ్రదర్స్ విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు బయటకు వెళ్లకుండా, లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వర్షాల సమయంలో విద్యుత్ స్తంభాలు, కరెంటు వైర్లు, ట్రాన్స్ ఫార్మర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకరాదని హెచ్చరించారు. వ్యవసాయ పనులు, ఇతర పనులు నిర్వహించే సమయంలో విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.భారీ వర్షాలతో వాగులు, చెరువులు, కాలువలు ఉధృత ంగా ప్రవహించే అవకాశం ఉన్నందున వాటి వద్దకు వెళ్ల కూడదని సూచించారు. ముఖ్యంగా పిల్లలు, యువత నీటి ప్రవాహాల వద్దకు వెళ్లకుండా కుటుంబ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

**శిథిలావస్థలో ఉన్న ఇళ్లకు దూరంగా ఉండాలి**

శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించరాదని, పాత గోడలు, బలహీనమైన నిర్మాణాల సమీపంలో నిలబడకుండా జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు. పాత ఇళ్లు లేదా గోడలు కూలిపోయే పరిస్థితి కనిపిస్తే ముందస్తు చర్యలు చేపట్టి సు రక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కోరారు.వర్షాల సమయంలో మ్యాన్‌హోల్స్, డ్రైనేజీలు కనిపించకుండా ఉండే ప్రమాదం ఉన్నందున రోడ్లపై నడిచేటప్పుడు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.భారీ వర్షాల సమయంలో ప్రజ లు వ్యక్తిగత భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, స్థానిక అధికారులు, ప్రజాప్ర తినిధులు అందించే సూచనలు, హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని మడికొండ బ్రదర్స్ విజ్ఞప్తి చేశారు.

## ట్రాఫిక్ నిర్వహణకు టీజీ -టీమార్స్.. కీలక బాధ్యతలు ఇవే..!

**హైదరాబాద్, 24 సెప్టెంబరు 2026 (జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో ట్రాఫిక్ నిర్వహణ, నియంత్రణ కోసం టీజీ–టీమార్స్‌ను ఏర్పాటు చేసింది ప్రభుత్వం. 33 జిల్లాలు, పోలీస్ కమిషనరేట్ల పరిధిలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు, ట్రాఫిక్ వింగ్స్ నిర్వహణను టీమార్స్ పర్యవేక్షించనుంది. ట్రాఫిక్ నిర్వహణ, ఎలక్ట్రానిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్, రహదారులపై పెట్రోలింగ్, ప్రమాదాల దర్యాప్తు వంటి కీలక బాధ్యతలు చూసుకోనుందీ బ్యూరో. ట్రాఫిక్ యూనిట్స్, నిబంధనల ఉల్లంఘన, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ .. సీట్‌బెల్ట్ పెట్టుకోకపోవడం.. రాంగ్ రూట్ డ్రైవింగ్, లేన్ ఉల్లంఘన, ఓవర్ లోడింగ్.. వంటివాటిపై టీమార్స్ దృష్టి సారించనుంది. అలానే.. ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డుపై మార్కింగ్స్, రోడ్డు భద్రతా గుర్తులు ఏర్పాటు చేయడం కూడా ఈ బ్యూరో విధుల్లో ఓ భాగమని ప్రభుత్వం వెల్లడిం చింది. తెలంగాణలో 32,000 కిలోమీటర్ల రోడ్లు, రిజిస్టర్ అయిన వాహనాలు 1.8 కోట్లు ఉన్నాయని సమాచారం.

## కుల వివక్ష నిర్మూలనకు విద్యార్థులే ముందుండాలి

- కుల నిర్మూలనకు చైతన్య ఉద్యమాలు అవసరం
- పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎల్ గణేష్

**హైదరాబాద్, 24 సెప్టెంబరు 2026 (జై భీమ్ న్యూస్)**

కుల వివక్ష, సామాజిక అసమానతల నిర్మూలనకు విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించడంతో పాటు నిరంతర ప్రజాస్వామ్య ఉద్యమాలు నిర్మించాలని పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎల్ గణేష్ పిలుపునిచ్చారు. విద్యార్థులు తమ విద్యా, ఉద్యోగ, ఇతర హక్కుల కోసం పోరాడటంతో పాటు అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు కూడా గళం విప్పాలని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే సత్యశోధక సమాజ్ 153వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 24 నుంచి 30 వరకు నిర్వహిస్తున్న కుల నిర్మూలన చైతన్య వారోత్సవాల్లో భాగంగా సరూర్‌నగర్ జూనియర్ కళాశాలలో గురువారం సదస్సు నిర్వహించారు. పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు ఎం.బి. వంశీ కుమార్ అధ్యక్షత వహించారు.

**విద్యే సామాజిక మార్పుకు ఆయుధం**

సదస్సులో కేఎల్ గణేష్ మాట్లాడుతూ.. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా మహాత్మ జ్యోతిరావు పూలే 1873 సెప్టెంబరు 24న పూణేలో సత్యశోధక సమాజ్‌ను స్థాపించారని తెలిపారు. కుల వివక్షను స్వయంగా ఎదుర్కొన్న పూలే, సమాజంలో మార్పు తీసుకురావడానికి విద్య అత్యంత కీలకమని గుర్తించి అణగారిన వర్గాలు, మహిళలకు విద్య అందించేందుకు కృషి చేశారని పేర్కొన్నారు.సావిత్రిబాయి పూలే సహకారంతో మహిళా విద్యకు పూలే చేసిన కృషి భారత సామాజిక సంస్కరణ ఉద్యమంలో కీలక ఘట్టంగా నిలిచిందన్నారు. పూలే రచనలు, ఆలోచనలు నేటికీ కుల వివక్ష, సామాజిక అసమానతలను ప్రశ్నించేందుకు స్ఫూర్తినిస్తున్నాయని తెలిపారు.

**విద్యాసంస్థల్లో చైతన్య కార్యక్రమాలు**

కుల వివక్ష నిర్మూలనకు విద్యా సంస్థల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు, చర్చలు, సభలు నిర్వహించాలని కేఎల్ గణేష్ సూచించారు. సమానత్వ భావనను పెంపొందించేలా సహపంక్తి భోజనాలు, సామాజిక చైతన్య కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు కేవలం వ్యక్తిగత ప్రయోజనాలు, తమ హక్కుల పరిరక్షణకే పరిమితం కాకుండా సమాజంలోని అణగారిన వర్గాల సమస్యలపై కూడా స్పందించాలని పిలుపునిచ్చారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ అసమానతలకు వ్యతిరేకంగా రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలను ఆధారంగా చేసుకుని ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

**సమానత్వ సమాజం కోసం ఉద్యమాలు**

కుల వివక్ష, అసమానతలు సమాజ అభివృద్ధికి అవరోధాలుగా మారకుండా విద్యార్థులు చైతన్యవంతమైన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని సదస్సులో వక్త లు పేర్కొన్నారు. పూలే చూపిన సామాజిక సమానత్వం, విద్య, హక్కుల మార్గంలో విద్యార్థులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు ప్రవీణ్, భరద్వాజ్, సాత్విక్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.






## నేల ప్రపంచం కాస్త... నేర ప్రపంచంగా!



- నేర ప్రవృత్తికి పేదరికం నుంచి టెక్నాలజీ దుర్వినియోగం వరకు అనేక కారణాలు
- సామాజిక శాస్త్రవేత్త, కవి, రచయిత డా. మేడపాటి ఇమ్మానుయేల్

**అమరావతి, 24 సెప్టెంబరు 2026 (జై భీమ్ న్యూస్)**

చట్టానికి విరుద్ధంగా వ్యక్తులు, సమాజం లేదా ప్రభుత్వానికి హాని కలిగించే చర్యలను నేరాలుగా పరిగణిస్తారని సామాజిక శాస్త్రవేత్త, కవి, రచయిత డా. మేడపాటి ఇమ్మానుయేల్ తెలిపారు. హత్యలు, దొంగతనాలు, లంచ గొండితనం, మోసాలు, అక్రమ ఆక్రమణలు, కల్తీ, పన్నుల ఎగవేత, నిషేధిత వస్తువుల అక్రమ రవాణా వంటి నేరాలు సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు.పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు, విద్యా లోపం, మద్యం––డ్రగ్స్ వినియోగం, అత్యాశ, నైతిక విలువల క్షీణత వంటి కారణాలు నేర ప్రవృత్తికి దారి తీస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా ఇంటర్నెట్, సోషల్ మీడియా విస్తరణతో సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.యువతలో హింసాత్మక ధోరణులు, అసహనం పెరగకుండా కుటుంబం, విద్యాసంస్థలు, సమాజం కలిసి పనిచేయాలని చెప్పారు. మహిళలను వేధించడం, అవమానించడం వంటి చర్యలను సాధారణంగా తీసుకోరాదని, ప్రతి ఒక్కరి గౌరవాన్ని కాపాడే సామాజిక సంస్కృతి అవసరమన్నారు. కుటుంబాల్లో ఆస్తి, ఆర్థిక అంశాలు, ఆధిపత్య ధోరణుల కారణంగా తలెత్తే వేధింపులను ప్రారంభ దశలోనే పరిష్కరించుకోవాలని సూచించారు. అవసరమైనప్పుడు నిపుణుల సలహా, వైద్య సహాయం తీసుకోవాలని అన్నారు. కోపం, ఆవేశం, అసహనం వంటి భావోద్వేగాలను నియంత్రించుకోలేకపోవడం కూడా నేరాలకు దారితీ యవచ్చని హెచ్చరించారు.భూకబ్జాలు, ఆస్తి వివాదాలు, త్వరగా ధనవంతులు కావాలనే ఆశతో చట్టవిరుద్ధ మార్గాలను ఎంచుకోవడం వ్యక్తి భవిష్యత్తుతో పాటు కుటుంబాన్ని కూడా నష్టపరుస్తుందని తెలిపారు. దేశాల మధ్య వివాదాలు యుద్ధాలకు దారితీయడం, ఇతర దేశాల భూభాగాలను ఆక్రమించడం వంటి అంశాలు కూడా ప్రప ంచస్థాయిలో మానవ సమాజంపై ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు.“నేరం ఏ ఉద్దేశంతో చేసినా నేరమే. చిన్న సమస్యను పెద్ద వివాదంగా మార్చకుండా సంయమనం, సంభాషణ, పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవాలి. చట్టాలను గౌరవిస్తూ, ఇతరుల హక్కులను కాపాడుతూ జీవించడమే ఉత్తమ జీవన విధానం” అని డా. మేడపాటి ఇమ్మానుయేల్ అన్నారు.






## సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు సీజేపీ 48 గంటల అల్టిమేటం

- రాజీనామా చేయకపోతే దేశవ్యాప్త ఆందోళన: అభిజీత్ దీప్కే
- రానున్న అసెంబ్లీ ఎన్నికలను తాత్కాలికంగా నిలిపివేయాలని డిమాండ్

**న్యూఢిల్లీ, 24 సెప్టెంబరు 2026( జై భీమ్ న్యూస్)**

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ 48 గంటల్లోగా తన పదవికి రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) డిమాండ్ చేసింది. రాజీనామా చేయకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే హెచ్చరించారు. ఢిల్లీలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ ప్రకటన చేశారు.ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ, ఎన్నికల సంఘం అంతర్గత నిర్ణయాలకు సంబ ంధించి వెలువడిన వార్తలను ప్రస్తావిస్తూ దీప్కే ఈ డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ విషయంలో ఎన్నికల కమిషనర్ల మధ్య విభేదాలపై వచ్చిన నివేదికలను కూడా ఆయన ప్రస్తా వించారు. అయితే ఈ అంశాలపై ఎన్నికల సంఘం వైపు నుంచి వచ్చిన వివరణలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంది.

**ఎన్నికలను నిలిపివేయాలని డిమాండ్**

రాబోయే అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను తాత్కాలికంగా నిలిపివేయాలని సీజేపీ డిమాండ్ చేసింది. ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయడంతో పాటు ఓటర్ల జాబితాలపై స్వతంత్ర విచారణ జరపాలని కూడా పార్టీ కోరినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి.48 గంటల్లోగా జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయకపోతే ఢిల్లీలోనూ, దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని అభిజీత్ దీప్కే ప్రకటించారు. రాజీనామా చేసే వరకు ఆందోళన కొనసాగిస్తామని ఆయన తెలిపారు.ఎన్నికల సంఘం పనితీరు, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ఇప్పటికే రాజకీయంగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో సీజేపీ తాజా డిమాండ్లు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## కాకతీయ యూనివర్సిటీ 50 ఏళ్ల చరిత్రపై ప్రత్యేక గీతం విడుదల



- తెలంగాణ ఉద్యమం నుంచి విద్యా ప్రస్థానం వరకు.. విశ్వవిద్యాలయ ప్రస్థానాన్ని ఆవిష్కరించిన గీతం

**హన్మకొండ, 24 సెప్టెంబరు 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ 50వ వసంతాల సందర్భంగా విశ్వవిద్యాలయ చరిత్ర, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో విద్యార్థుల పాత్ర, సామాజిక బాధ్యతలను ప్రతిబింబించే ప్రత్యేక గీతాన్ని యూనివర్సిటీ ఆడిటోరియంలో బుధవారం విడుదల చేశారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్ర చేతుల మీదుగా ఈ గీతాన్ని ఆవిష్కరించారు.కాకతీయ యూనివర్సిటీ ఆవిర్భావం నుంచి ఐదు దశాబ్దాలుగా సాగిన విద్యా ప్రస్థానం, తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం విద్యార్థులు చేసిన పోరాటం, మహనీయుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమాలు, పరిశోధన, ఉన్నత విద్యారంగాల్లో విశ్వవిద్యాలయం సాధించిన ప్రగతిని ఈ గీతంలో పొందుపరిచారు. విశ్వవిద్యాలయ అభివృద్ధి, వైభవాన్ని కొనియాడేలా గీతాన్ని రూపొందించారు.కాకతీయ యూని వర్సిటీ 50 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా ప్రత్యేకంగా రూపొం దించిన ఈ గీతానికి నేరెళ్ల దేవేందర్ సాహిత్యం అందించగా, ఇనుగుర్తి మధు గానం చేశారు.గీతం రూపకల్పనకు రాచకొండ ప్రవీణ్, గుంపెల్లి గౌతమ్ నిర్మాతలుగా వ్యవహరించగా, ఎల్తూరి సాయికుమార్, శ్రీనాథ్ తదితరులు సహకరించారు. మ్యూజిక్ డైరెక్టర్‌గా ప్రశాంత్, ఎడిటర్‌గా ఆర్య అరవింద్, డీఓపీగా అరవింద్ నాని, డ్రోన్ పైలట్‌గా దేశెట్టి నవీన్, ట్యూన్ పాకగా రాజ్‌కుమార్ వ్యవహరించారు. ఈ సందర్భంగా గీతం రూపకల్పనలో భాగస్వాములైన వారిని అభినందించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV
శుక్రవారం 25- 09- 2026
www.jaibheemtv.com






## కేయూలో ఘనంగా జాతీయ సేవా పథకం వ్యవస్థాపక దినోత్సవం

- పూర్వ కోఆర్డినేటర్లు, ప్రోగ్రాం అధికారులు, సీనియర్ వాలంటీర్లకు సన్మానం
- ఎన్ఎస్ఎస్‌కు ప్రత్యేక భవన నిర్మాణానికి కృషి చేస్తాం
- వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి

**కేయూ క్యాంపస్, 24 సెప్టెంబరు 2026 (జై భీమ్ న్యూస్ )**
కాకతీయ విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవ సంవత్సరాన్ని పురస్కరించుకుని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) సెల్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ సెల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసన్ నారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం, గతంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లుగా పనిచేసిన ప్రొఫెసర్లు సీతారాం నాయక్, వెంకటనారాయణ, సురేష్‌లాల్, జ్యోతి, ఎం. శంకరయ్యతో పాటు ప్రొఫెసర్లు కిష్టయ్య, థామస్, జి. బాలస్వామి, మనోహర్, బెనర్జీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఈసన్ నారాయణ మాట్లాడుతూ.. కాకతీయ విశ్వవిద్యాలయం 50 ఏళ్ల ప్రస్థానంలో ఎన్ఎస్ఎస్‌కు సేవలందించిన పూర్వ కోఆర్డినేటర్లు, ప్రోగ్రాం అధికారులు, సీనియర్ వాలంటీర్లను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సన్మానించడం ద్వారా ప్రస్తుత వాలంటీర్లలో స్ఫూర్తి నింపడమే కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. పూర్వ కోఆర్డినేటర్లు తమ అనుభవాలను పంచుకుంటూ వివిధ విపత్కర పరిస్థితుల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందించిన సేవలను గుర్తు చేశారు. ముఖ్యంగా రక్తదానం ద్వారా అనేకమంది ప్రాణాలను కాపాడిన సందర్భాలను వివరించారు. వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ పూర్వ, ప్రస్తుత బాధ్యులను ఒకే వేదికపైకి తీసుకురావడం అభినందనీయమన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్‌కు ప్రత్యేక భవన నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పూర్వ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తమ కళా ప్రతిభను ప్రదర్శించగా, జబర్దస్త్ కళాకారులు, గాయకులు పాల్గొన్నారు. వివిధ కళాశాలల వాలంటీర్లు నృత్యాలు, గేయాలు, పాటలతో అలరించారు. ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్‌గా ప్రవీణ్ వ్యవహరించారు. వివిధ జిల్లాల కన్వీనర్లు, కళాశాలల ప్రోగ్రాం అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు. వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

## భారీ వర్షాల నేపథ్యంలో కేయూ పరీక్షలు వాయిదా




- సెప్టెంబరు 25న జరగాల్సిన అన్ని పరీక్షలు రద్దు.. కొత్త తేదీ త్వరలో ప్రకటిస్తాం


**హన్మకొండ, 24 సెప్టెంబరు 2026 (జై భీమ్ న్యూస్)**
భారీ వర్షాల నేపథ్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం పరిధి లో సెప్టెంబరు 25న (శుక్రవారం) నిర్వహించాల్సిన అన్ని పరీ క్షలను వాయిదా వేస్తున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల తెలిపారు. వాయిదా పడిన పరీక్షలను తిరిగి ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమ నించి, పరీక్షల కొత్త తేదీకి సంబంధించిన అధికారిక ప్రక్ టన కోసం ఎదురుచూడాలని సూచించారు.

# ఐబొమ్మ రవికి నాంపల్లి కోర్టులో ఊరట




**హైదరాబాద్, 24 సెప్టెంబరు,జై భీమ్ న్యూస్ :**
ఐబొమ్మ, బప్పం పైరసీ వెబ్‌సైట్ల వ్యవహారంలో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇమ్మడి రవికి నాంపల్లి కోర్టులో కాస్త రిలీఫ్ వచ్చింది. ప్రస్తుతం పైరసీ నెట్‌వర్క్ కేసు దర్యాప్తులో భాగంగా పోలీ సులు ఇమ్మడి రవి బ్యాంకు అకౌంట్లను ఫ్రీజ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇలా చేయడం వల్ల తాన తీవ్ర ఇబ్బందులు పడు తున్నానని ఇమ్మడి రవి కోర్టును ఆశ్రయిం చాడు. ఈ నేపథ్యంలోనే రోజువారీ అవసరా లు, సాధారణ లావాదేవీల కోసం బ్యాంక్ అకౌంట్లను అన్‌ఫ్రీజ్ చేయాలని కోరగా.. కోర్టు అనుమతించింది. అయితే అదే ఖాతా ల్లో ఫ్రీజ్ చేసిన సుమారు రూ.3 కోట్ల మొత్తాన్ని మాత్రం వాడుకునేందుకు కోర్టు అను మతించలేదు. ఈ పరిణామంతో రవికి ఒక వైపు ఖాతాలను నిర్వహించుకునే వెసులుబా టు లభించగా.. మరోవైపు భారీ మొత్తంపై మాత్రం ఊరట దక్కలేదు. ఐబొమ్మ పైరసీ కేసులో అరెస్టై అనంతరం బెయిల్‌పై బయ టకు వచ్చిన ఇమ్మడి రవి.. తన బ్యాంకు ఖాతాల్లోని సుమారు రూ.3 కోట్లను పోలీ సులు ఫ్రీజ్ చేశారని పేర్కొంటూ నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. ఖాతాలు స్తంభించి పోవడంతో కుటుంబ ఆర్థిక అవసరాలను తీర్చడం కష్టంగా మారిందని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. తన కుటుంబాన్ని పోషించుకో వడంతో పాటు రోజువారీ ఖర్చులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లిన ఆయన.. ఫ్రీజ్ చేసిన బ్యా ంకు ఖాతాలను ఉపయోగించుకునే అవకా శం ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా ఖాతాల్లో నిలిచిపోయిన రూ.3 కోట్ల మొత్తాన్ని కూడా అన్‌ఫ్రీజ్ చేయాలని అభ్యర్థించారు. ఈ పిటిషన్‌ను నాంపల్లిలోని 9వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు పరిశీలించి ంది.యితే ఇప్పటికే ఫ్రీజ్ చేసిన సుమారు రూ.3 కోట్లను విడుదలకు కోర్టు నో చెప్పి ంది. దీంతో ఆ మొత్తంపై పోలీసుల దర్యా ప్తు, తదుపరి న్యాయపరమైన ప్రక్రియ కొన సాగనుంది. ఐబొమ్మ, బప్పం వంటి వెబ్‌సైట్ల ద్వారా కొత్త సినిమాలను పైరసీ చేసి ఆన్‌లై న్‌లో అందుబాటులో ఉంచినట్లు హైదరా బాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఇమ్మడి రవిపై ఆరోపణలు చేశారు. పైరసీ కంటెంట్ ద్వారా వచ్చిన ట్రాఫిక్‌ను బెట్టింగ్ ప్రకటనల వైపు మళ్లించి ఆదాయం పొందినట్లు కూడా దర్యా ప్తు సంస్థలు ఆరోపించాయి. ఈ నేపథ్యంలో ఇమ్మడి రవికి సంబంధించిన బ్యాంకు అకౌం ట్లు, ఆర్థిక లావాదేవీలను పోలీసులు పరిశీ లించారు. దర్యాప్తులో భాగంగా రూ.3 కోట్ల కు పైగా ఉన్న మొత్తాన్ని ఫ్రీజ్ చేసినట్లు గత ంలో పోలీసులు తెలిపారు. ఈ డబ్బు పైరసీ, బెట్టింగ్ ప్రకటనల ద్వారా వచ్చిన ఆదాయ ంతో సంబంధం ఉందా అనే కోణంలోనూ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. 2025 నవంబర్‌లో ఇమ్మడి రవిని హైదరాబాద్ పో లీసులు అరెస్టు చేశారు. ఐబొమ్మ, బప్పం నెట్‌వర్క్ ద్వారా సినిమాల పైరసీకి పాల్ప డుతున్నారన్న ఆరోపణలపై సీసీఎస్, సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అరెస్టు సమయంలో పలు డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. దర్యాప్తు సందర్భంగా పెద్ద సంఖ్యలో సిని మాల డిజిటల్ కాపీలు, వెబ్‌సైట్ కార్యక లాపాలకు సంబంధించిన సమాచారాన్ని గుర్తించినట్లు అధికారులు పేర్కొన్నారు. పైరసీతో పాటు బెట్టింగ్ యాప్‌ల ప్రచారం ద్వారా కూడా ఆదాయం పొందినట్లు పోలీసు లు ఆరోపించారు. దాదాపు 3 నెలల పాటు జైలులో ఉన్న రవికి ఈ ఏడాది ఫిబ్రవరిలో తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. దర్యాప్తు అధికా రుల ముందు హాజరు కావడం, పాస్‌పోర్టు సమర్పించడం, దేశం విడిచి వెళ్లకపోవడం వంటి షరతులు విధించింది.

## రాజధాని అమరావతిపై రేపు హైకోర్టులో విచారణ




**అమరావతి, 24 సెప్టెంబరు (జై భీమ్ న్యూస్ )**
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరగనుంది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పీకే మిశ్రా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ కేసుపై విచారణ చేపట్టనుంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన మూడు రాజధానుల బిల్లును సవాలు చేసిన రాజధాని రైతులు ఈ కేసు వేశారు. రైతుల పిటిషన్ పై అప్పట్లో జస్టిస్ జీకే మహేశ్వరి నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపి, రాజధాని అమరావతే అని స్పష్టమైన తీర్పు ఇచ్చింది. తీర్పు అమలు కోసం అప్పటి ధర్మాసనం కంటిన్యూస్ మాండమస్ విధించింది. ఈ తీర్పు అమలుకు సంబంధించి శుక్రవారం హైకోర్టులో విచారణ జరగనుంది. కాగా.. రాజధాని అమరావతే అంటూ అప్పట్లో హైకోర్టు ఇచ్చిన తీర్పును నాటి వైసీపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాలు చేసింది. హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వాలని అప్పటి ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు నిరాకరించింది.

## రాష్ట్రంలో పెట్టుబడులు సాధించేందుకు కృషి

**అమరావతి, 24 సెప్టెంబరు (జై భీమ్ న్యూస్ )**
ఏపీని పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చడమే ధ్యేయంగా ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఢిల్లీ పర్యటన చురుగ్గా సాగుతోంది. రాష్ట్రంలో ఉన్న అపారమైన వనరులు, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సానుకూల విధానాలను వివరిస్తూ గురువారం పలు దిగ్గజ కంపెనీల ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు. అగ్రికల్చర్, ఐటీ, ఫార్మా, ఎలక్ట్రానిక్స్, ఆగ్రో కెమికల్స్ రంగాలకు చెందిన పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులతో ఆయన భేటీ అయ్యారు. డేటా సెంటర్ల వాల్యూ చైన్‌ను రాష్ట్రానికి ఆకర్షించే దిశగా సిస్కో ఇండియా ఎండీ హరీశ్ కృష్ణన్‌తో కూడా మంత్రి నారా లోకేశ్ చర్చించారు. రాష్ట్రంలో ఖజూ సర్వర్లు, రౌటర్ల తయారీ కేంద్రంతో పాటు విశాఖలో గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. అయితే హరీశ్ తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామన్నారు. తన పర్యటనలో భాగంగా చైనాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సంస్థ ఎఱజశీ ఇండియా ప్రెసిడెంట్ అర్జిత్ సేన్‌తో కూడా నారా లోకేశ్ సమావేశమయ్యారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో వేగంగా ఎదుగుతున్న తిరుపతిలో 'మొబైల్స్ కాంపోనెంట్స్ తయారీ కేంద్రంతో పాటు సరఫరాదారుల కోసం ప్రత్యేక పార్క్‌ను డెవలప్ చేయాలని ప్రతిపాదించారు. దీనిపై సంస్థ ఉన్నతస్థాయి టీమ్‌తో చర్చిస్తామని సేన్ పాజిటివ్‌గా స్పందించినట్లు తెలుస్తుంది. ఫార్మా దిగ్గజం అబాట్ ఇండియా ఎండీ ఇస్తేయాక్ అంజాద్‌తో భేటీలో.. ఏపీలోని మెడ్‌టెక్ జోన్ (ూామ్జీ)లో వైద్య పరికరాల తయారీ యూనిట్, నక్కపల్లిలో జనరిక్ మందుల కేంద్రం, విశాఖలో జీసీసీ ఏర్పాటు చేయాలని లోకేశ్ విజ్ఞప్తి చేసినట్టు సమాచారం. ప్రస్తుతం భారత్‌లో 12 వేల మంది ఉద్యోగులతో 400కు పైగా బ్రాండ్లను కలిగి ఉన్న అబాట్, ఏపీలో న్యూట్రిషన్, ఫార్మా రంగాల్లో స్థానిక సంస్థలతో కలిసి పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్టు అంజాద్ తెలిపారు.

**నీతి నిజాయితీగా బతికిన కుటుంబం మాది.. నారా లోకేష్**
ఏపీలో స్మార్ట్ గవర్నెన్స్, ఎంఎస్ఎంఈల డిజిటలైజేషన్ కోసం 'డిజిటల్ గవర్నెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పా



టు చేయాలని శాప్ వైస్ ప్రెసిడెంట్ లవ్‌నీష్ చనానాను లోకేశ్ కోరారు. ూూూ సహకారంతో విద్యార్థులకు శాప్ సర్టిఫికేషన్ అందించే ప్రతిపాదనను ముందుంచారు. ప్రభుత్వ, బ్యాంకింగ్ రంగాలకు సాంకేతిక సేవలు అందిస్తున్న శాప్, ఈ ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చింది.

మాస్టర్ కార్డ్: రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు ఆహ్వానం స్టార్టప్‌లకు మార్గదర్శకత్వం వహించేందుకు 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్'లో ఫిన్‌టెక్ సలహాదారుగా చేరాలని మాస్టర్ కార్డ్ వైస్ ప్రెసిడెంట్ అభిషేక్ లాహిరిని మంత్రి లోకేశ్ ఆహ్వానించారు. విశాఖలో జీసీసీ, టెక్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. తమ 'ప్రైస్‌లెస్' ప్లాట్‌ఫామ్ ద్వారా అరకు, దిండి, తిరుపతి, సూర్యలంక పర్యాటకాన్ని ఇప్పటికే ప్రోత్సహిస్తున్నామని లాహిరి గుర్తుచేస్తూ, ఏపీ ప్రతిపాదనలపై ఉన్నతస్థాయిలో చర్చిస్తామన్నారు. గ్లోబల్ దిగ్గజాలతో జరిగిన ఈ చర్చలు పాజిటివ్‌గా ముగియడంతో రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌కు భారీ ఎత్తున ఐటీ, ఫార్మా, ఎలక్ట్రానిక్స్ పెట్టుబడులు వచ్చే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి.

## అండర్-15 ఆసియాకప్ పోటీలకు వరంగల్ క్రీడాకారిణి ఎంపిక

**హన్మకొండ, 24 సెప్టెంబరు 2026 (జై భీమ్ న్యూస్)**
అండర్-15 ఆసియాకప్ పోటీల్లో ఇండియన్ సాఫ్ట్‌బాల్ జట్టులో ఆడేందుకు వరంగల్ క్రీడాకారిణి వేల్పుల సాయి వర్షిని ఎంపిక అయ్యింది. చైనాలో అక్టోబర్ 12 నుంచి 18 వ తేదీ వరకు జరగనున్న 5వ అండర్-15 ఉమెన్స్?? సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఆమె పాల్గొననుందని హనుమకొండ జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ తాబేటి రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ శ్వేతను మర్యాదపూర్వకంగా కలవడంతో ఆమె క్రీడాకారిణిని అభినందించారు. సీపీ మాట్లాడుతూ ఇండియన్ టీంకు సాయి వర్షిని ఎంపిక కావడం అభినందనీయమని కొనియాడారు. సాయివర్షినినీ క్రీడాకారిణిగా ఎదిగేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పెరుమాండ్ల సాంబమూర్తి, కోచ్ పోలేపాక




వినయ్ , సాయివర్షిని తండ్రి అనిల్, అసోసియేషన్ ప్రతినిధులు, కోచ్ ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నేతలు తనపై తప్పుడు ప్రచారం

మొదటి పేజీ తరువాయి
ఈ సందర్భంగా నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ డైవర్షన్ పాలిటిక్స్ పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడేళ్లైనా డిప్యూటీ స్పీకర్ నియామకం జరగలేదని ఆరోపించారు. సభ హక్కుల ఉల్లంఘన నోటీస్ ఇచ్చినా స్పీకర్ పట్టించుకునే పరిస్థితి లేదని పెదవి విరిచారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అబద్ధాలు తప్ప.. చేసింది ఏమి లేదని అన్నారు. తన విషయంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, అద్దంకి దయాకర్ అబద్దాలు ప్రచారం చేస్తున్నారని నిప్పులు చెరిగారు. భవిష్యత్తులో అబద్ధాలు ప్రచారం చేస్తే ఎవరిని వదలమని స్పష్టం చేశారు. దానం నాగేందర్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు సీఎం రేవంత్ రెడ్డికి చెంపపెట్టు అని అభివర్ణించారు. లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.. రాజ్యాంగం సంరక్షకుడిగా వ్యవహరిస్తున్నాడని మరి ఇప్పుడు ఏమైందంటూ సందేహం వ్యక్తం చేశారు. ఎవరైతే పార్టీలు మారారో.. ఆ శాసన సభ్యులందరితో రాజీనామా చేయించాలని ఈ సందర్భంగా రాహుల్ గాంధీని ఆయన డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత అయినా పార్టీ మారిన ఎమ్మెల్యేలకు కనువిప్పు కావాలని హరీశ్ రావు పేర్కొన్నారు. పార్టీ మారిన శాసన సభ్యులందరికీ.. దానం నాగేంద్ర తీర్పు ఎదురవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తప్పు చేసిందని ప్రజలు తెలుసుకున్నారని అభిప్రాయపడ్డారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను కాపాడాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ప్రయత్నించారని ఆరోపించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలందరూ రాజీనామాలు చేయాలని ఈ సందర్భంగా తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## అగ్రీగోల్డ్ ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికి ఊరట..

**అమరావతి, 24 సెప్టెంబరు (జై భీమ్ న్యూస్ )**
అగ్రిగోల్డ్ ప్లాట్లకు సంబంధించి ఏపీ కేబినెట్ సబ్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్లాట్లు కొనుగోలు చేసేందుకు డబ్బులు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికి ఊరట కల్పించింది. వీరి భూముల్ని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని నిర్ణయించింది. అగ్రిగోల్డ్‌పై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ అమరావతి సచివాలయంలో సమావేశమై కీలక నిర్ణయం తీసుకుంది. తొలి విడతలో భాగంగా మొత్తం 35వేల544 మంది బాధితు లకు లబ్ధి దక్కుతుంది. మరో 6,989మంది ప్లాట్లు కొను గోలు చేయడానికి డబ్బులు చెల్లించినా వారికి రిజిస్ట్రేషన్లు చేయలేదు. వీరికి రెండో విడతలో లైన్ క్లియర్ కానుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటుగా మిగిలిన రాష్ట్రాలలో 20 స్పెషల్ టీమ్‌లను ఏర్పాటు చేసి బాధితుల నుంచి బాండ్ల వివరాల సేకరించాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించి ంది. అగ్రిగోల్డ్ బాధితుల నుంచి బాండ్ల వివరాల సేకరించడానికి ఆంధ్రప్రదేశ్‌లో 7, తెలంగాణలో 3 టీమ్‌లతో పాటుగా.. ఒడిశా, తమిళనాడు, కర్ణాటక, ఇతర రాష్ట్రాల్లో 10 టీమ్‌లు ఏర్పాటు చేస్తారు. ఈ టీమ్‌లు త్వరలోనే క్షేత్రస్థాయిలో పర్యటించి.. అగ్రిగోల్డ్‌లో డిపాజిట్లు చేసిన, పెట్టుబడులు పెట్టిన బాధితులు ఒరిజినల్ బాండ్లు చూపించి వాటి జిరాక్స్‌లు అందజేయాల్సి ఉంటుంది. గతంలో అగ్రిగోల్డ్ భూముల్లో మొక్కలు నాటగా.. ఆ భూ ముల్లో అటవీశాఖ అధికారుల్ని నోడల్ అధికారులుగా నియమించి ప్లాంటేషన్‌ను ఆడిట్ చేయించనున్నారు. అగ్రి గోల్డ్ మున్సిపల్ ఏరియాల్లో వేసిన లేఅవుట్లు ప్రస్తుతం ఏ పరిస్థితుల్లో ఉన్నాయో మున్సిపల్ అధికారులతో సమీక్ష చేయించనున్నారు. ఇకపై తరచూ కేబినెట్ సబ్ కమిటీ సమావేశాలు తరచూ జరుగుతాయని.. నష్టపోయిన ప్రతి లబ్ధిదారుడికి కచ్చితంగా న్యాయం చేస్తామని తెలిపారు. తెలుగు రాష్ట్రాలతో పాటుగా ఇతర రాష్ట్రాల్లో అగ్రిగోల్డ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామని కేబినెట్ సబ్ కమిటీ తెలిపింది. అలాగే సమస్యల పరిష్కారానికి స్టేట్ లెవల్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి అన్ని శాఖల సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని కేబినెట సబ్ కమిటీ వెల్లడించింది. త్వరలోనే అన్ని సమస్యల్ని ఓ కొలిక్కి తీసుకొస్తామని చెబుతున్నారు

# కేయూ 'కీర్తికి' అభివృద్ధి అద్దంపట్టాలి

- కేయూలో అన్ని విధాల అభివృద్ధి జరగాలి.
- కేయూ ఎన్ఎస్ఎస్ కు జాతీయస్థాయి గుర్తింపు ఉంది.
- విశ్వవిద్యాలయ కీర్తిని వివరించిన వీసీ ఆచార్య కే ప్రతాప్ రెడ్డి.
- కేయూ అభివృద్ధికి ప్రభుత్వ సహాయం ఎంతో అవసరం.
- 50 సంవత్సరాల ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో వీసి ఆచార్య ప్రతాప్ రెడ్డి.

**హైదరాబాద్ జై భీమ్ న్యూస్:-**

కాకతీయ విశ్వవిద్యాలయం అన్ని విధాల అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి అన్నారు.ముఖ్యంగాసామాజిక పరంగా, సాంకేతిక పరంగా, ఆర్థికపరంగా అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పేర్కొన్నారు.కాకతీయ విశ్వవిద్య ఆడిటోరియంలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించబడిన కార్యక్రమంలో వీసీ ప్రతాపరెడ్డి పాల్గొని తన అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు.గత 50సంవత్సరాలుగా 3500 మంది విద్యార్థులు ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల్లో పాల్గొన్నందుకుగాను వారందరినీ అభినందించారు.కాకతీయ విశ్వవిద్యాలయం జాతీయస్థాయిలో ఏ ప్లస్ గ్రేడ్ పొందుకోవడం అభినందనీయం అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని ప్రతి విషయాన్ని పాజిటివ్ కోణంలో తీసుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కాకతీయ విశ్వవిద్యాలయం సుశాలమైన విస్తీర్ణంతో నిండుకొని అన్ని విధాలుగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయం చుట్టూ శాశ్వతమైన ప్రహరీ గోడ నిర్మాణం జరగాలని పేర్కొన్నారు.ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఇంజనీరింగ్ కాలేజ్ తరపున 20 మంది సాంకేతిక విద్యార్థులు జాతీయస్థాయిలో ఎన్ఎస్ఎస్‌లో గుర్తింపు పొందుతున్నారని వారికి కాకతీయ విశ్వవిద్యాలయం ప్రత్యేకమైన రుసుముతో వారికి ఉండబడిన స్కిల్స్ డెవలప్ చేయడానికి తర్ఫీదు చేయిస్తున్నామని అన్నారు. రాష్ట్రస్థాయిలో ఈ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ కు మొదటి స్థానం ఉందని ప్రతి కార్యక్రమాన్ని ఎంతో అద్భుతంగా తీసుకుంటూ దేశస్థాయిలో మొదటి స్థానానికి చేరువయ్యే విధంగా కృషి చేయాలని తెలిపారు.సమ్మక్క సారలమ్మ జాతరలో కేయూఎన్ఎస్ఎస్ విద్యార్థులు 400 మంది పాల్గొని ప్రత్యేకమైన సేవలు అందించినందున జాతీయస్థాయిలో గుర్తింపు లభించిందని పేర్కొన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయ భవిష్యత్తు నిర్మాణాన్ని దృష్టిలో పెట్టుకొని గడిచిన కాలాన్ని ప్రస్తుత కాలాన్ని భవిష్యత్తును బేరీజు వేస్తూ విశ్వవిద్యాలయం అభివృద్ధి చెందాలని అన్నారు.ఎన్ఎస్ఎస్ భవనం కోసం మొదట విశ్వవిద్యాలయ పరిధిలో, తదుపరి రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో, తదనంతరం జాతీయ స్థాయి పరిధిలో సహాయం పొందుకొని ఎన్ఎస్ఎస్ భవన నిర్మాణం నిర్మించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వెబ్సైట్ నిర్మాణం,రెడ్ బ్లడ్ డొనేషన్ క్లబ్ ఏర్పాటు కొరకు సహకరిస్తానని హామీ ఇచ్చారు.కాకతీయ విశ్వవిద్యాలయం పరిశోధన పరంగా అకాడమిక్ పరంగా ఎంతో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి రెండు ప్రధానమైన అవసరాలను రాబట్టుకోవాల్సిన అవసరం ఉందని అందులో మొదటగా విశ్వవిద్యాలయానికి సంబంధించిన మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిధులు సమకూర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.రెగ్యులర్ నియామక ప్రక్రియను చేపట్టగలిగితే విశ్వవిద్యాలయ విద్య బోధనలు అభివృద్ధి చెందే ఆస్కారం ఉందన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉందని మారుమూల గ్రామ ప్రాంతాల నుండి ఇక్కడకు విచ్చేసి చదువుకుంటున్న పేద విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత విశ్వవిద్యాలయ అధికారులదేనన్నారు. పరిశోధన అకాడమిక్స్ పరిపూర్ణంగా అభివృద్ధి చేయడానికి ఎఫ్ఆర్ఎస్ సిస్టాన్ని ప్రారంభించడం జరిగిందని విద్యార్థులు వాళ్ల ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవడం కోసం ఎంతో కష్టపడి చదువుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వ్యక్తిగత అభివృద్ధితోపాటు క్రమశిక్షణను అలవర్చుకోవడం వల్ల మాత్రమే యువత శక్తివంతంగా ఎదగగలరని తెలిపారు.కాకతీయ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ విభాగానికి ఎంతో ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని దానితోనే జాతీయస్థాయిలో ప్రధాన స్థానానికి చేరుకోవాలని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ ఎన్ఎస్ఎస్ విద్యార్థులను అలాంటి ప్రతిభ కలిగిన వాలంటీర్స్ గా సిద్ధపరచాలని సూచించారు.విశ్వవిద్యాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.పరిస్థితులకు అనుకూలంగా విద్యాలయ విద్యా బోధనలను మార్పు చేసుకోవాల్సిన అవసరం ఉందని అందులో భాగంగా నిష్ణాతులైన అధ్యాపకులచే బోధన అందించాల్సిన అవసరం ఉందన్నారు.విద్యార్థులు కష్టపడి చదువుకొని ఎంతో ఉన్నతమైన స్థాయికి ఎదగాలని ఎన్ఎస్ఎస్ విద్యార్థులను మనస్ఫూర్తిగా అభినందించారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి రామచంద్రం.తెలుగు అకాడమీ చైర్మన్ కూరపాటు వెంకటనారాయణ కేయూ కళాశాల ప్రిన్సిపల్, ఆచార్య టీ మనోహర్,పాలకమండలి సభ్యుడు దూరవిద్య కేంద్ర డైరెక్టర్ ఆచార్య సురేష్ లాల్,ఓఎస్డి ఆచార్య వెంకట్రామ్ రెడ్డి, మాజీ ఎంపీ మాజీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య సీతారాం నాయక్,ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జ్యోతి,కేయూ పాలకమండలి సభ్యుడు డాక్టర్ చీర్ల రాజు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ రమణ, ప్రోగ్రాం కార్యనిర్వాహకులతో పాటు అన్ని కళాశాలల యాజమాన్యాలు ఎన్ఎస్ఎస్







## సుమలతపై దాడి.. చంపుతామంటూ బెదిరింపులు!

**జై భీమ్ న్యూస్, సినిమా :**

తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డాన్సర్స్ అండ్ డాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్‌లో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. అసోసియేషన్ అధ్యక్షురాలు వి.వి. సుమలతా దేవిపై కొంతమంది దుండగులు భౌతిక దాడికి పాల్పడటం ఇండస్ట్రీలో కలకలం రేపింది. ఇందిరానగర్‌లోని రాఘవ గెస్ట్ హౌస్‌లో అత్యంత కీలకమైన జనరల్ బాడీ సమావేశం జరుగుతున్న సమయంలో ఈ అవాంఛనీయ ఘటన వెలుగు చూసింది.సమావేశం సజావుగా సాగుతున్న సమయంలో కొందరు వ్యక్తులు ముందస్తు ప్లాన్‌తో సమావేశాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారని, ఆపై తనపై భౌతిక దాడికి దిగారని సుమలత ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం దాడితో ఆగకుండా, అసోసియేషన్‌కు సంబంధించిన అత్యంత ముఖ్యమైన రికార్డులను బలవంతంగా, అక్రమంగా ఎత్తుకెళ్లడానికి వారు ప్రయత్నించారని ఆమె పోలీసులకు తెలిపారు. అంతేకాకుండా, తాను వెంటనే అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని, లేదంటే ప్రాణాలతో ఉండని వ్వమని తీవ్రంగా హెచ్చరిస్తూ బెదిరింపులకు పాల్పడ్డారని వాపోయారు.ఈ అనూహ్య పరిణామాలు, ప్రాణహాని హెచ్చరికలతో బెంబేలెత్తిపోయిన సుమలతా దేవి వెంటనే బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి రాతపూర్వక ఫిర్యాదు అందజేశారు. తనకు మరియు తన కుటుంబ సభ్యులకు ప్రాణ రక్షణ కల్పించాలని ఆమె పోలీసులను అభ్యర్థించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి నిజానిజాలు వెలుగులోకి రావాలంటే, రాఘవ గెస్ట్ హౌస్‌లోని సీసీటీవీ ఫుటేజ్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు.



## అర్జున్ సర్జా ఫిట్‌నెస్ సీక్రెట్ ఇదేనా?

**జై భీమ్ న్యూస్, సినిమా :**

దక్షిణాది సినీ పరిశ్రమలో 'యాక్షన్ కింగ్'గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అర్జున్ సర్జా ఇప్పటికీ తన ఫిట్‌నెస్‌తో అభిమానులను ఆశ్చర్యపరుస్తూనే ఉన్నారు. 64 ఏళ్ల వయసులోనూ యువకుడిలా కఠినమైన యాక్షన్ విన్యాసాలు చేయగల ఆయన సామర్థ్యానికి సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.తాజాగా వైరల్ అవుతున్న వీడియోలో అర్జున్ సర్జా ఎంతో సులభంగా గాల్లోకి కాలు ఎత్తి, కరాటే విన్యాసంతో బాటిల్ మూతను ఎగరగొట్టారు. ఈ స్టంట్‌లో ఆయన చూపించిన వేగం, శరీర సౌష్టవం, కాళ్ల ఫ్లెక్సిబిలిటీ చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. వయ సు 64కు చేరినా ఆయనలోని చురుకుదనం ఏమాత్రం తగ్గలేదంటూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అర్జున్ సర్జా ఫిట్‌నెస్‌కు ప్రధాన కారణాల్లో మార్షల్ ఆర్ట్స్ సాధన ఒకటిగా చెప్పొచ్చు. చిన్నతనం నుంచే మార్షల్ ఆర్ట్స్‌పై ఆసక్తి పెంచుకున్న ఆయన.. ఇప్పటికీ కరాటే, కిక్ బాక్సింగ్ వంటి శిక్షణను కొనసాగిస్తున్నట్లు గతంలో పలు మార్లు వెల్లడించారు. శరీరాన్ని చురుకుగా ఉంచేందుకు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంతో పాటు యోగా, స్ట్రెచింగ్ వంటి సాధనలకు కూడా ప్రాధాన్యత ఇస్తారని సమాచారం. కేవలం వ్యాయామం మాత్రమే కాకుండా క్రమశిక్షణతో కూడిన జీవనశైలి, సమతుల్యమైన ఆహారపు అలవాట్లు కూడా తన ఫిట్‌నెస్‌లో కీలక పాత్ర పోషిస్తున్నాయని అర్జున్ సర్జా గతంలో చెప్పిన సందర్భాలున్నాయి. వయసు పెరిగే కొద్దీ శారీరక దారుఢ్యాన్ని కాపాడుకోవాలంటే నిరంతర సాధన, క్రమశిక్షణ అవసరమనే విషయాన్ని ఆయన జీవనశైలి చూపిస్తోంది.అర్జున్ సర్జా సినీ ప్రస్థానం విషయానికి వస్తే.. తెలుగులో ఆయన నటించిన తొలి చిత్రంగా 'మా పల్లెలో గోపాలుడు' (1985) నిలిచింది. ఆ తర్వాత తెలుగు, తమిళ చిత్రాల్లో వరుస అవకాశాలు అందుకుంటూ దక్షిణాదిలో యాక్షన్ హీరోగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించు కున్నారు. 'జెంటిల్‌మెన్', 'ఒకే ఒక్కడు', 'హనుమాన్ జంక్షన్', 'ప్రసాద్', 'పుట్టింటికి రా చెల్లి' వంటి సినిమాలు ఆయనకు తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపును తీసుకొచ్చాయి. తమిళంలో తెరకెక్కిన పలు చిత్రాలు తెలుగులోకి అనువాదం కావడంతో ఆయనకు ఇక్కడ కూడా భారీ అభిమానగణం ఏర్పడింది. ఇప్పటివరకు తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో కలిపి 160కి పైగా చిత్రాల్లో నటించిన అర్జున్.. నటుడిగానే కాకుండా దర్శకుడిగానూ తన ప్రతిభను చాటుకున్నారు. 'సేవగన్'తో దర్శకుడిగా మారిన ఆయన ఆ తర్వాత 'జై హింద్', 'కర్ణ', 'ఏజుమలై', 'పరశురామ్', 'జై హింద్ 2' వంటి చిత్రాలకు దర్శకత్వం వహించారు.


## రూ.100 కోట్లకు 'మాన్‌స్టర్' థియేట్రికల్ రైట్స్ ..



**జై భీమ్ న్యూస్, సినిమా :**

బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్, లేడీ సూపర్‌స్టార్ నయనతార కలిసి నటిస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'మాన్‌స్టర్'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తున్న ఈ చిత్రానికి వంశీ పైడిపల్లి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముంబైలో శరవేగంగా కొనసాగుతోంది. సల్మాన్ ఖాన్, నయనతార కాంబినేషన్‌తో పాటు దర్శకుడు వంశీ పైడిపల్లి, నిర్మాత దిల్ రాజు కలిసి చేస్తున్న సినిమా కావడంతో బాలీవుడ్, దక్షిణాది ప్రేక్షకుల్లోనూ ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తి పెరుగుతోంది. ప్రస్తుతం ముంబైలో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్న చిత్రబృందం.. అక్టోబర్‌లో విదేశాల్లో మరో షెడ్యూల్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.కథకు కీలకంగా నిలిచే యాక్షన్ సన్నివేశాలతో పాటు విదేశీ లొకేషన్లలో కొన్ని ముఖ్యమైన సన్నివేశాలను తెరకెక్కించనున్నట్లు తెలుస్తోంది. సల్మాన్ ఖాన్, నయనతార ప్రధాన పాత్రల్లో కనిపించనున్న ఈ చిత్రంలో పలువురు ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. అరవింద్ స్వామి, రోనిత్ రాయ్, సీమా బిస్వాస్ తదితరులు ఈ ప్రాజెక్టులో భాగమయ్యారు. దీంతో సినిమాకు బాలీవుడ్ స్థాయిలోనే కాకుండా దక్షిణాది ప్రేక్షకులను ఆకట్టుకునేలా భారీ తారాగణం సిద్ధమవుతోంది. దిల్ రాజు నిర్మాణ సంస్థ నుంచి వస్తున్న ఈ చిత్రం.. ఆయన, సల్మాన్ ఖాన్ కలయికలో తెరకెక్కుతున్న తొలి సినిమా కావడం కూడా ప్రత్యేకతగా మారింది. వంశీ పైడిపల్లి గతంలో భారీ స్థాయి చిత్రాలను తెరకెక్కించిన అనుభవం ఉండటంతో ఈ ప్రాజెక్టును కూడా అత్యంత భారీగా రూపొందిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.ఇక 'మాన్‌స్టర్' సినిమాకు సంబంధించిన బిజినెస్ వ్యవహారాలపై తాజాగా ఆసక్తికరమైన వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమా దేశవ్యాప్త థియేట్రికల్ హక్కులను ప్రముఖ మల్టీప్లెక్స్ సంస్థ పీవీఆర్ ఐనాక్స్ సుమారు రూ.100 కోట్లకు దక్కించుకున్నట్లు సినీ వ్యాపార వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ ఒప్పందం రిఫండబుల్ అడ్వాన్స్ విధానంలో కుదిరినట్లు కూడా సమాచారం. అంటే సినిమా విడుదలకు ముందే భారీ మొత్తంలో బిజినెస్ జరగడం ద్వారా ప్రాజెక్టుపై ఉన్న మార్కెట్ అంచనాలు ఎంత స్థాయిలో ఉన్నాయో అర్థమవుతోందని ట్రేడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే ఈ రూ.100 కోట్ల ఒప్పందానికి సంబంధించి నిర్మాత దిల్ రాజు, చిత్రబృందం లేదా పీవీఆర్ ఐనాక్స్ సంస్థ నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. అందువల్ల ప్రస్తుతం వినిపిస్తున్న ఈ బిజినెస్ వార్తను అధికారికంగా నిర్ధారించబడిన విషయంగా కాకుండా పరిశ్రమ వర్గాల్లో జరుగుతున్న ప్రచారంగానే చూడాలి. 'మాన్‌స్టర్'ను 2027 ఈద్ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.

## రూ.2,490 కోట్లు తగ్గిన షారుఖ్ ఖాన్ సంపద..



**జై భీమ్ న్యూస్, సినిమా :**

బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ ఆస్తికి సంబంధించి ఒక ఆసక్తికరమైన వార్త ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. దేశంలోని ధనవంతుల జాబితాను రూపొందించే 'హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2026' తాజాగా ఒక నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం, గత ఏడాదితో పోలిస్తే షారుఖ్ ఖాన్ ఆస్తి కాస్త తగ్గింది. గతేడాది ఆయన ఆస్తి విలువ రూ. 12,490 కోట్లుగా ఉండగా, ఈ ఏడాది అది రూ. 2,490 కోట్లు తగ్గి రూ. 10,000 కోట్లకు చేరింది. ఆయన వ్యాపారాలు, నిర్మాణ సంస్థ 'రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్', ఐపీఎల్ టీమ్ 'కోల్‌కత్తా నైట్ రైడర్స్' వంటి వాటిని లెక్కలోకి తీసుకుని ఈ అంచనా వేశారు. ఆస్తి కొంత తగ్గినా సరే, భారతదేశంలో అత్యధిక ఆస్తులున్న నటుడిగా షారుఖ్ ఖాన్ మాత్రం తన నెంబర్ వన్ స్థానాన్ని పదిలంగా కాపాడుకున్నారు. ఈ జాబితాలో అమితాబ్ బచ్చన్ రూ. 4,000 కోట్లతో రెండో స్థానంలో ఉండగా, సల్మాన్ ఖాన్ (రూ. 3,000 కోట్లు), హృతిక్ రోషన్ (రూ. 2,500 కోట్లు) తర్వాతి స్థానాల్లో నిలిచారు.మరోవైపు సినిమాల విషయంలో షారుఖ్ జోరు ఏమాత్రం తగ్గలేదు. ప్రస్తుతం ఆయన సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ సినిమా 'కింగ్' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా డిసెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు రానుంది

## 'పూజా మేరీ జాన్'.. ట్రైలర్ రిలీజ్!

**జై భీమ్ న్యూస్, సినిమా :**



మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటించిన మోస్ట్ అవేటెడ్ క్రైమ్ థ్రిల్లర్ చిత్రం 'పూజా మేరీ జాన్' దాదాపు నాలుగేళ్ల సుదీర్ఘ విరామం తరువాత ఎట్టకేలకు ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ వేదిక జీ5 (వవ5) ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అక్టోబర్ 2న ఈ సినిమా డిజిటల్ ప్రీమియర్ కా నుందని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా మూ వీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్.మ్యాడాక్ ఫిలింస్ బ్యానర్‌పై దినేష్ విజన్, అమర్ కౌశిక్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి నవజోత్ గులాటి దర్శకత్వం వహించారు. ఇందులో విపాషా అరవింద్ కో–డైరెక్టర్‌గా వ్యవహ రించగా, విశాల్ మిశ్రా సంగీతం అందించారు. సమాజంలో ప్రేమ పేరుతో జరిగే అతివ్యామోహం (వాఎంవంంఆశీఅ), స్టాకింగ్, అనుమానాలు మరియు అకారణంగా ఎదురయ్యే నిందల నేపథ్యంలో ఈ సినిమా అత్యంత ఉత్కంఠభరితంగా సాగుతుంది. ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ 'పూజా' అనే కీలక పాత్రలో నటిస్తుండగా, ఆమెకు అండగా నిలిచే లాయర్ 'సనా' పాత్రలో హూమా ఖురేషి కనిపించనున్నారు వీరితో పాటు విజయ్ రాజ్, విక్రమ్ సింగ్ చౌహాన్ తదితరులు ప్రధాన తారాగణంగా నటించారు. ఎమోషనల్ అండ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ సినిమాపై ప్రస్తుతం ప్రేక్షకులు మరియు సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



## మన జీవన విధానమే దీనికి కారణం

జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :
గ్రేడ్–1 ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. మారిన మన జీవన విధానమే దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు. అయితే గ్రేడ్ 1 ఫ్యాటీలివర్ సమస్యతో బాధపడుతున్న వారు ఈ దశలో ఆహారం, జీవనశైలిలో కొన్ని మార్పులు చేయడం ద్వారా పరిస్థితిని మెరుగుపరుచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. అలాగే రోజూ తాగే టీ విషయంలో కూడా కొన్ని జాగ్రత్తలు అవసరమని, ఫ్యాటీ లివర్ ఉన్నవారు టీ పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అయితే టీలో ఉపయోగించే చక్కెర, పాలు వంటి పదార్థాలు కాలేయంపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున టీ తయారీలో కొన్ని మార్పులు చేయడం మంచిదని వారు సూచిస్తున్నారు.టీ ఆకుల్లో సహజంగా ఉండే పాలీఫెనాల్స్ అనే యాంటీఆక్సిడెంట్ సమ్మేళనాలు కాలేయ కణాలను ఒత్తిడి, వాపు నుంచి రక్షించడంలో సహాయపడతాయి. అందువల్ల టీ ఆకులు మాత్రమే ఫ్యాటీ లివర్‌కు ప్రధాన కారణం కావని నిపుణులు పేర్కొంటున్నారు. అయితే టీని ఎక్కువగా చక్కెరతో తయారు చేసి తాగడం సమస్యగా మారుతుంది. ముఖ్యంగా తెల్ల చక్కెర, బ్రౌన్ షుగర్, కండెన్స్‌డ్ మిల్క్ వంటి వాటిని అధికంగా ఉపయోగించడం వల్ల శరీరానికి ఎక్కువ చక్కెర అందుతుంది. అందులోని ఫ్రక్టోజ్‌ను కాలేయం ప్రాసెస్ చేసే సమయంలో అదనపు కొవ్వుగా మార్చే ప్రక్రియ జరుగుతుంది. దీంతో కాలేయ కణాల్లో కొవ్వు పేరుకుపోయే అవకాశం ఉంటుంది.అందుకే గ్రేడ్–1 ఫ్యాటీ లివర్ ఉన్న వారు టీ తయారీలో కొన్ని సులభమైన మార్పులు చేసుకో వాలి. తెల్ల చక్కెర, బ్రౌన్ షుగర్, కండెన్స్‌డ్ మిల్క్‌ను తగ్గిం చడం లేదా పూర్తిగా తొలగించడం మంచిదని సూచించారు. తీపి కావాలనుకునేవారు స్టీవియా లేదా మాంక్ ఫ్రూట్ వంటి ప్రత్యామ్నాయాలను ఉపయోగించవచ్చని తెలిపారు. అలాగే అల్లం, యాలకులు, లవంగాలు, దాల్చిన చెక్క వంటి సుగ ంధ ద్రవ్యాలను ఎక్కువగా ఉపయోగించి రుచిని పెంచు కోవచ్చు. పూర్తి కొవ్వు ఉన్న పాలకు బదులుగా స్కిమ్డ్ లేదా తక్కువ కొవ్వు పాలు, చక్కెర లేని బాదం, సోయా లేదా ఓట్స్ పాలను ఉపయోగించాలి.టీ తయారీలో కూడా కొంత మార్పు చేయడం ద్వారా ఆరోగ్యకరమైన పానీయంగా మార్చు కోవ చ్చని సూచిస్తున్నారు. ముందుగా మరిగే నీటిలో టీ ఆకులు, సుగంధ ద్రవ్యాలను వేసి వాటి సహజ గుణాలను వెలికితీసిన తర్వాత చివర్లో కొద్దిగా పాలు కలపవచ్చు. పాలు, చక్కెరను ఎక్కువగా వేసి టీని ఎక్కువసేపు మరిగించకుండా ఉండడం మంచిదని పేర్కొన్నారు. ఇలా టీ తాగే విధానంలో చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా గ్రేడ్–1 ఫ్యాటీ లివర్ ఉన్నవారు తమకు ఇష్టమైన టీని పూర్తిగా వదులుకోకుండా ఆహార నియమాలను పాటించవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

### బలం తగ్గి శరీర సామర్థ్యం
## దెబ్బతినే అవకాశం..?

జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :
దీర్ఘకాలిక నొప్పితో బాధపడేవారు కదలికలకు దూరంగా ఉండడం సహజం. నెలలు లేదా సంవత్సరాలుగా నొప్పి కొనసాగితే విశ్రాంతి తీసుకోవడమే మంచిదని అనిపిస్తుంది. అయితే శారీరక కదలికలు పూర్తిగా తగ్గిపోతే క్రమంగా కండరాల బలం తగ్గి శరీర సామర్థ్యం దెబ్బతినే అవకాశం ఉంటుంది. మెట్లు ఎక్కడం, సరుకుల సంచులు మోయడం, కుర్చీలో నుంచి లేవడం వంటి సాధారణ పనులు కూడా కష్టంగా మారుతాయి. ఇలా నొప్పి కారణంగా కదలికలు తగ్గడం, దాంతో కండరాలు బలహీనపడడం, బలహీనత వల్ల కదలికలు మరింత కష్టంగా మారడం వంటి చక్రం ఏర్పడుతుంది. అందుకే సరైన పద్ధతిలో చేసే బలవర్ధక వ్యాయామాలు కొంతమంది దీర్ఘకాలిక నొప్పి బాధితులకు ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు.వెన్ను నొప్పి, మోకాళ్ల కీళ్ల సమస్యలు లేదా ఇతర కండరాలు, ఎముకలు, కీళ్లకు సంబంధించిన దీర్ఘకాలిక నొప్పి ఉన్నవారికి వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా రూపొందించిన వ్యాయామ కార్యక్రమం శారీరక సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కండరాల బలం పెరగడం వల్ల కీళ్లు, వెన్నెముకకు మెరుగైన మద్దతు లభించడంతోపాటు సమతుల్యత, కదలికలపై నమ్మకం కూడా పెరుగుతుంది. అయితే నొప్పి ఉన్న ప్రతి ఒక్కరికి ఒకే విధమైన వ్యాయామం సరిపోదు. మందులు నొప్పి నియంత్రణలో సహాయపడినా, ఎక్కువకాలం కదలికలు లేకపోవడం వల్ల వచ్చే కండరాల బలహీనతను అవి మాత్రమే పరిష్కరించలేవు.అయితే తప్పుగా చేసే బలవర్ధక వ్యాయామాలు నొప్పిని మరింత పెంచే అవకాశం ఉంటుంది. శరీరం తట్టుకోలేనంత బరువులు ఎత్తడం, తప్పు పద్ధతిలో వ్యాయామం చేయడం, తీవ్రతను ఒక్కసారిగా పెంచడం లేదా నొప్పి తీవ్రంగా ఉన్న సమయంలో వ్యాయామం చేయడం సమస్యలను పెంచుతాయి.

### ఆరోగ్యకరమైన రీతిలో
# బరువు పెరగాలంటే..






జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :
చాలామందికి సాధారణ లక్ష్యంగా ఉన్నప్పటికీ, ఆరోగ్యకరమైన బరువును పెంచుకోవడం కూడా కొందరికి సవాలుగానే ఉంటుంది. వేగవంతమైన జీవక్రియ, ఒత్తిడి, కొన్ని ఆరోగ్య సమస్యలు వంటి కారణాలతో కొంతమందికి బరువు పెరగడం కష్టంగా ఉంటుంది. బరువు పెరగాలంటే శరీరం ఖర్చు చేసే శక్తి కంటే ఎక్కువ కేలరీలను ఆహారం ద్వారా తీసుకోవడం ప్రధానమైన అంశం. అయితే కేవలం ఎక్కువగా తినడం వల్ల పెరిగిన బరువులో కొవ్వు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. అందుకే ఆరోగ్యకరమైన కండర ద్రవ్యరాశి పెరగడానికి వ్యాయామం కూడా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు .

ముఖ్యంగా బరువులతో చేసే వ్యాయామాలు, శరీర బరువుతో చేసే వ్యాయామాలు కండరాల నిర్మాణానికి సహాయపడతాయి. కొవ్వుతో పోలిస్తే కండరాలు ఎక్కువ సాంద్రత కలిగి ఉంటాయి. కాబట్టి క్రమం తప్పకుండా బలవర్ధక వ్యాయామాలు చేయడం ద్వారా పెరిగే బరువు కండరాల రూపంలో ఉండేలా చూసుకోవచ్చు. వారానికి కనీసం రెండు నుంచి మూడు రోజులు బలవర్ధక వ్యాయామాలు చేయడం ఉపయోగకరంగా ఉంటుంది. క్రమంగా బరువులు, పునరావృతాలు లేదా వ్యాయామాల సంఖ్యను పెంచడం ద్వారా కండరాల పెరుగుదలను ప్రోత్సహిస్తాయి.బరువు పెరగాలనుకునే వారు రోజువారీ అవసరానికి అదనంగా సుమారు 300 నుంచి 500 కేలరీలు తీసుకోవడం ద్వారా నెమ్మదిగా, నియంత్రిత పద్ధతిలో బరువు పెరగవచ్చు. రోజులో ఎక్కువసార్లు భోజనం, ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోవడం, తగినంత ప్రోటీన్ తీసుకోవడం ముఖ్యం. కండరాల పెరుగుదలకు శరీర బరువులో ప్రతి కిలోగ్రాముకు రోజుకు సుమారు 1.6 నుంచి 2.2 గ్రాముల ప్రోటీన్ అవసరమవుతుందని నిపుణులు చెబుతున్నారు. గింజలు, విత్తనాలు, అవకాడో, తక్కువ కొవ్వు ఉన్న మాంసాహారం, పాల ఉత్పత్తులు, సంపూర్ణ ధాన్యాలు వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి.ూష్ట్రఎంఱఎం

**కార్డియోతో మేలు..**

బరువు పెరగాలనుకునే వారు అధిక తీవ్రతతో చేసే కార్డియో వ్యాయామాలను పరిమితంగా ఉంచడం మంచిది. ఎక్కువగా కార్డియో చేయడం వల్ల తీసుకున్న అదనపు కేలరీలు ఖర్చైపోయే అవకాశం ఉంటుంది. అయితే మితమైన స్థాయిలో కార్డియో చేయడం మొత్తం ఆరోగ్యాన్ని, శారీరక దృఢత్వాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. స్క్వాట్స్, డెడ్‌లిఫ్ట్స్, భుజాలపైకి బరువులు ఎత్తడం, రోయింగ్ వంటి ఒకేసారి అనేక కండర సమూహాలకు పని కల్పించే వ్యాయామాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆహారం, వ్యాయామం ఉన్నప్పటికీ బరువు పెరగడం కష్టంగా ఉంటే వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా ఆహార ప్రణాళిక కోసం పోషకాహార నిపుణులను సంప్రదించడం మంచిది.

## మన మెదడులో ఏం జరుగుతుంది?



జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :
ప్రమాదం ఉన్న నిర్ణయం తీసుకునే ముందు మన మెదడులో ఏం జరుగుతుంది? మనం ఒక నిర్ణయం తీసుకునే క్షణానికి ముందే మెదడులోని కొన్ని ప్రాంతాలు ఆ నిర్ణయానికి సంబంధించిన సంకేతాలను పంపుతాయని తాజా అధ్యయనం వెల్లడించింది. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా శాన్‌ఫ్రాన్సిస్కో, యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా బర్కిలీ పరిశోధకులు నిర్వహించిన ఈ అధ్యయనంలో, ప్రమాదాన్ని స్వీకరించాలా లేదా దూరంగా ఉండాలా అనే నిర్ణయంలో మెదడులోని రెండు సమీప ప్రాంతాలు పరస్పరం పోటీ పడుతున్నట్లు గుర్తించారు. ఈ రెండు ప్రాంతాల్లోని కార్యకలాపాలను గమనించడం ద్వారా వ్యక్తి తీసుకోబోయే నిర్ణయాన్ని దాదాపు అర సెకను ముందుగానే అంచనా వేయగలిగారు.పరిశోధకులు మూర్ఛ వంటి సమస్యలకు శస్త్రచికిత్స పరిశీలనలో భాగంగా మెదడులో ఎలక్ట్రోడ్లు అమర్చుకున్న ఆరుగురు వ్యక్తుల మెదడు కార్యకలాపాలను పరిశీలించారు. ముఖ్యంగా కళ్ల వెనుక భాగంలో ఉండే ఆర్బిటోఫ్రంటల్ కార్టెక్స్‌లోని కార్యకలాపాలను మిల్లీసెకన్ల స్థాయిలో నమోదు చేశారు. ఇందుకోసం ప్రమాదం, బహుమతి రెండూ కలిసిన పరిస్థితులతో కూడిన ప్రత్యేక వీడియో గేమ్‌ను రూపొందించారు. ఇందులో పాల్గొనేవారు బాంబులు ఉన్న మార్గాల మధ్య ప్రయాణిస్తూ, సంపద ఉన్న పెట్టెలను చేరుకోవాల్సి ఉంటుంది. ఒక ప్రాంతంలో కార్యకలాపం పెరిగినప్పుడు వ్యక్తులు ప్రమాదాన్ని స్వీకరించేందుకు మొగ్గు చూపగా, పక్కనే ఉన్న మరో ప్రాంతంలో కార్యకలాపం పెరిగినప్పుడు వారు ప్రమాదాన్ని తప్పించుకునే నిర్ణయం తీసుకున్నారు.ఈ రెండు మెదడు ప్రాంతాల సంకేతాలు దాదాపు ఒకదానికొకటి వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు పరిశోధకులు గుర్తించారు. సులభమైన నిర్ణయాల్లో ఒక సంకేతం వెంటనే ఆధిపత్యం సాధించగా, ప్రమాదం–ప్రయోజనం దాదాపు సమానంగా ఉన్నప్పుడు రెండు సంకేతాలు కొంతసేపు ముందుకు వెనక్కి మారుతూ చివరకు ఒక నిర్ణయానికి దారితీశాయి. సాధారణంగా మెదడు ఒక నిర్ణయానికి చేరుకునే వరకు ఆధారాలను క్రమంగా పెంచుకుంటుందని భావించేవారు. అయితే ఈ అధ్యయనంలో మెదడు రెండు విభిన్న నిర్ణయాల మధ్య ఒక స్విచ్‌లా మారుతూ, చివరకు ఒకదాన్ని ఎంచుకునే విధానం కనిపించింది.ఈ పరిశోధన భవిష్యత్తులో మానసిక ఆరోగ్య సమస్యలకు చికిత్సలను మరింత లక్ష్యంగా రూపొందించేందుకు ఉపయోగపడే అవకాశం ఉందని పరిశోధకులు తెలిపారు. నిరాశ, ఆందోళన, అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ వంటి సమస్యల్లో ప్రమాదాన్ని అధికంగా తప్పించుకునే ప్రవర్తన కనిపిస్తుంది. మరోవైపు వ్యసనాలు, జూదానికి సంబంధించిన సమస్యల్లో ప్రమాదాన్ని అధికంగా స్వీకరించే ప్రవర్తన కనిపిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో మెదడులోని నిర్దిష్ట నాడీ మార్గాల్లో ఏర్పడే అసమతుల్యతను గుర్తించి, భవిష్యత్తులో చికిత్సలను మరింత కచ్చితంగా అందించే అవకాశం ఉందని పరిశోధకులు భావిస్తున్నారు.

## డయేరియా ఎందుకు వస్తుంది..?

జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :
తీవ్రమైన వ్యాయామం లేదా పరుగు సమయంలో అకస్మాత్తుగా మల విసర్జనకు వెళ్లాలనే తొందర, కడుపులో నొప్పి, విరేచనాలు వంటి సమస్యలు కొందరు క్రీడాకారుల్లో కనిపిస్తాయి. ఇటీవల బీజింగ్‌లో జరిగిన హైరోక్స్ పోటీలో ఆస్ట్రేలియాకు చెందిన క్రీడాకారిణి జొవానా వియెట్జిక్‌కు పరుగు మధ్యలో మల నియంత్రణ కోల్పోయినట్లు వార్తలు రావడంతో ఈ అంశం చర్చనీయాంశమైంది. ఆమె ఆ తర్వాత కూడా కొంతసేపు పోటీలో కొనసాగినట్లు సమాచారం. ఈ ఘటనతో ఇతర క్రీడాకారులు, ప్రేక్షకుల ఆరోగ్యం, పోటీ ప్రాంగణంలో పరిశుభ్రత వంటి అంశాలపై ప్రశ్నలు తలెత్తాయి. వ్యాయామం సమయంలో వచ్చే జీర్ణవ్యవస్థ సమస్యలు అంటువ్యాధి కారణంగా మాత్రమే వస్తాయని భావించాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు.రన్నింగ్ షూస్ ఎంచుకోండి.పరుగు సమయంలో వచ్చే విరేచనాలు, కడుపు మంట లేదా మల విసర్జనకు తీవ్రమైన తొందరను రన్నర్స్ డయేరియాగా పిలుస్తారు. ఎక్కువసేపు లేదా అధిక తీవ్రతతో వ్యాయామం చేయడం, శరీరంలో నీరు తగ్గిపోవడం, వేడి, ఆందోళన, వ్యాయామానికి ముందు తీసుకునే కొన్ని ఆహారాలు, పానీయాలు ఇందుకు కారణం అవుతాయి. తీవ్రమైన వ్యాయామ సమయంలో శరీరం పనిచేస్తున్న కండరాలు, గుండె, ఊపిరితిత్తులకు ఎక్కువ రక్తాన్ని సరఫరా చేస్తుంది. దీంతో జీర్ణవ్యవస్థకు వెళ్లే రక్తప్రసరణ తాత్కాలికంగా తగ్గుతుంది. పరుగు సమయంలో శరీరానికి పదేపదే కలిగే కుదుపులు, వ్యాయామ తీవ్రతలో ఆకస్మిక మార్పులు కూడా పేగుల కదలికలను పెంచి మల విసర్జనకు తొందర కలిగిస్తాయి. అయితే వ్యాయామం తర్వాత వచ్చే ప్రతి విరేచనాన్ని కేవలం వ్యాయామం వల్లేనని భావించకూడదు.జీర్ణ చికిత్స ఎంచుకోండి.పెద్ద స్థాయిలో జరిగే క్రీడా పోటీల్లో అనేక మంది ఒకే ప్రాంగణం, వ్యాయామ పరికరాలు, నీటి కేంద్రాలు, ఇతర సౌకర్యాలను ఉపయోగిస్తారు.

# జుట్టు సమస్యలకు నీళ్లే కారణమా..?

జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :
జుట్టు మెరుపు తగ్గడానికి షాంపూ, కాలుష్యం, హెయిర్ డ్రైయర్ లేదా ఇతర వేడి పరికరాలనే చాలామంది కారణాలుగా భావిస్తారు. అయితే ప్రతిరోజూ జుట్టును నల్లా నీటితో కడగడం కూడా జుట్టు నాణ్యతపై ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా నీటిలో కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. ఇలాంటి నీటిని హార్డ్ వాటర్‌గా పిలుస్తారు. నీటిలోని ఖనిజాలు జుట్టు తంతువులపై పేరుకుపోవడం వల్ల జుట్టు క్రమంగా మెరుపును, మృదుత్వాన్ని కోల్పోయి పొడిబారినట్లు, గరుకుగా కనిపించే అవకాశం ఉంటుంది.బయోలజీ కోర్సులు అన్వేషించండి. హార్డ్ వాటర్‌తో జుట్టును పదేపదే కడగడం వల్ల జుట్టు తంతువులపై ఖనిజాల పొర పేరుకుపోయే అవకాశం ఉంటుంది. ఫలితంగా జుట్టు నిస్తేజంగా మారడంతోపాటు దాని పరిమాణం తగ్గినట్లు కనిపిస్తుంది. జుట్టు పొడిబారడం, చిక్కులు పడటం, ఎక్కువగా ఫ్రిజ్జీగా మారడం, జుట్టు తెగిపోవడం వంటి సమస్యలు కూడా కనిపిస్తాయి. అలాగే షాంపూ సరిగా నురుగు రాకపోవడం కూడా నీటి నాణ్యతకు సంబంధించిన సంకేతంగా ఉంటుంది. రంగు వేసిన జుట్టు, పొడిబారిన జుట్టు లేదా వంకర జుట్టు ఉన్నవారిలో ఈ ప్రభావం మరింత స్పష్టంగా కనిపించే అవకాశం ఉంది.

**రోజూ తలస్నానం చేస్తే..**

రోజూ జుట్టు కడగడం వల్లనే సమస్య వస్తుందని చెప్పలేమని, జుట్టు రకం, నీటి నాణ్యత వంటి అంశాలపై ప్రభావం ఆధా రపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నా రు. అయితే హార్డ్ వాటర్‌కు నిరంతరం గురి కావడం వల్ల జుట్టు విరిగిపోవడం,

నాణ్యత తగ్గడం, కొంతమందిలో జుట్టు రాలడం పెరిగే అవకాశం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. సాధారణంగా రోజుకు సుమారు 100 వెంట్రుకలు రాలడం సహజమే అయి నప్పటికీ, నీటి నాణ్యతతోపాటు ఇతర కార ణాలు కూడా జుట్టు రాలడాన్ని ప్రభావితం చేసే వీలు ఉంది.జుట్టును హార్డ్ వాటర్ ప్ర భావం నుంచి కాపాడుకోవడానికి కొన్ని జా గ్రత్తలు తీసుకోవాలి. అవసరమైనప్పుడు క్లా రిఫైయింగ్ షాంపూను ఉపయోగించడం, బాత్‌రూమ్‌లో షవర్ ఫిల్టర్ ఏర్పాటు చేసు కోవడం, జుట్టుకు క్రమం తప్పకుండా డీప్ కండిషనింగ్ చేయడం వంటి చర్యలు ఉప యోగపడతాయి. వీలైతే జుట్టు కడగడానికి ఫిల్టర్ చేసిన నీటిని ఉపయోగించడం కూడా ఒక మార్గం. ఈ జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ జుట్టు విపరీతంగా పొడిబారడం, నిస్తేజంగా మారడం లేదా అధికంగా రాలడం కొనసాగితే చర్మవ్యాధి నిపుణుడిని సంప్రదించడం మంచిది.

